శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు
శాస్త్రోక్తంగా అంకురార్పణ
ఫిబ్రవరి 8న ధ్వజారోహణం



3

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - ఆదివారం 8 ఫిబ్రవరి 2026 | సంపుటి: 10 | సంచిక: 36 | పేజీలు: 8+4 | వెల: రూ.5

పగలే దర్శనమీయనున్న తోకచుక్క



2

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM






# హైటెక్... క్వాంటం వ్యాలీ

## అమరావతి వేదికగా మరో చారిత్రాత్మక ఘట్టం

దేశానికి క్వాంటమ్ సెంటర్ గేమ్ ఛేంజర్

క్వాంటమ్ విప్లవానికి భారత్ నాయకత్వం వహిస్తుందన్న ధీమా

ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి వస్తారు

సీఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, మనంప్రత్యేక ప్రతినిధి:** 'ఇది కేవలం అమరావతికో, ఆంధ్రప్రదేశ్కో సంబంధించిన రోజు కాదు. యావత్ భారతదేశ చరిత్రలో ఇదొక చారిత్రక దినం. గతంలో మనం వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాలను అందిపుచ్చుకోలేకపోయాం. కానీ, కమ్యూనికేషన్, ఐటీ విప్లవంలో వేగంగా అడుగులు వేశాం. ఇప్పుడు ప్రపంచం ముందున్న క్వాంటమ్ విప్లవంలో మనం అనుసరించడం కాదు, ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక ప్రగతిని నిర్దేశించే 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు తన దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు, '1995లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు బిల్ గేట్స్ ఇంటర్నెట్ను ఆవిష్కరించారు. అప్పుడు దాని ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపించా. మాజీ ప్రధాని వాజ్పేయి టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, నేను హైటెక్ సిటీని ప్రారంభించడం దేశ ఐటీ రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచాయి. ఆనాడు వాజ్‌పేయి హైటెక్ సిటీని ప్రారంభిస్తే, నేడు క్వాంటమ్ వ్యాలీకి ఇక్కడ పునాది పడింది. ఇది దేశానికే మరో గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ చరిత్రలో మనమందరం

...మిగతా 2లో

## శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు రండీ

సీఎం చంద్రబాబు ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఆలయ ప్రతినిధులు

భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: సీఎం ఆదేశం



2

## 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ రోడ్మ్యాప్

కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్



**విజయవాడతూర్పు, ఫిబ్రవరి 7(మనంన్యూస్):** కేంద్ర బడ్జెట్ కేవలం వార్షిక అంచనా పత్రం మాత్రమే కాదని, రాబోయే 25 ఏళ్ల అభివృద్ధి కోసం (2050 వరకు) నిర్దేశించుకున్న ఒక శక్తివంతమైన రోడ్మ్యాప్ అని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారత్) లక్ష్యాన్ని చేరుకోవడమే ఈ బడ్జెట్ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. రాజధాని అమరావతి లో క్వాంటమ్ వ్యాలీ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యేందుకు శనివారం నగరానికి కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ నగరంలోని జిఆర్టి హోటల్ లో మీడియా ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ వికసిత్ భారత్ బడ్జెట్ 2026 బడ్జెట్లోని కీలక అంశాలను వివరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 'డబుల్ ఇంజిన్ సర్కార్' వల్ల అభివృద్ధి పనులు రెట్టింపు వేగంతో సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సామాన్యులకు భారం తగ్గించేలా 17 రకాల క్యాన్సర్ మందులను, అలాగే 7 రకాల అరుదైన వ్యాధుల మందులను ప్రభుత్వం పన్ను రహితం చేసిందన్నారు.దేశ చరిత్రలో మొదటిసారిగా బడ్జెట్లో మానసిక ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాముఖ్యతనిచ్చామన్నారు. నిమ్హాన్స్ వంటి

...మిగతా 2లో

## మాది బుల్లెట్ ట్రైన్ సర్కార్

సీఎం ముందుచూపు అద్భుతం

క్వాంటం వ్యాలీ భవిష్యత్తుకు పునాది

చరిత్ర పునరావృతం అవుతుంది

మంత్రి నారా లోకేష్



**విజయవాడ, మనంప్రత్యేక ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీకి శంకుస్థాపన చేయడం కేవలం ఒక భవనానికి పునాది రాయి వేయడం కాదని, క్వాంటం టెక్నాలజీ రంగంలో భారతదేశ భవిష్యత్ నాయకత్వానికి ఇక్కడే పునాది వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శనివారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత వల్లే ఇది సాధ్యమవుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు జితేంద్ర సింగ్, పెమ్మసాని చంద్రశేఖర్తో పాటు శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, స్టార్టప్ ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**చరిత్ర పునరావృతం అవుతుంది**

'కొన్నేళ్ల క్రితం ప్రపంచం సాఫ్ట్వేర్ సేవల గురించి ఆలోచించడం మొదలుపెట్టినప్పుడు, ఒక దార్శనిక నాయకుడు 'హైదరాబాద్ను ప్రపంచ ఐటీ

...మిగతా 2లో

## కూటమి ప్రభుత్వం విజయాలు మరో 20 ఏళ్లు కొనసాగాలి

రామ్మోహన్ నాయుడు



**రాజమహేంద్రవరం:** 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వికసిత్ భారత్ దిశగా ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్నో సంస్కరణలు చేశారని చెప్పారు. రాజకీయాలు పక్కన పెట్టి 120 కోట్ల మంది భవిష్యత్‌ను నిర్దేశించే విధంగా, యువత ఆశయాలు, ఆకాంక్షలు ప్రతిబింబించేలా బడ్జెట్ నిర్మాణం సాగిందని పేర్కొన్నారు. వచ్చే 20ఏళ్లు 7శాతం వద్ధి రేటు కొనసాగించేలా

...మిగతా 2లో

## జగన్‌కు జంగిల్ రాజ్ అవార్డు ఇవ్వాలి: మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి:** గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆటవిక రాజ్యం ఎలా ఉంటుందో చూపించిన జగన్‌కు జంగిల్ రాజ్ అవార్డు ఇవ్వాలని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. ఆటవిక రాజ్యంతో పార్టీ కార్యాలయాలు, దేవాలయాల మీద జగన్ దాడులు చేయించారని మండిపడ్డారు. మంత్రి విజయవాడలో

...మిగతా 2లో

## 51 మంది మావోయిస్టుల లొంగుబాటు

వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు

రాష్ట్రపతి జగదల్‌పూర్ విచ్చేసిన రోజునే ఈ లొంగుబాటు జరగడం విశేషం



2

## కుదిరిన భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం

నిన్నటి నుంచే అమలు • మోడీ సర్కారు సాధించిన చారిత్రాత్మక విజయంగా దీన్ని అభివర్ణించిన కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్

**ఢిల్లీ, ఫిబ్రవరి 7:** భారత్-అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీనికి సంబంధించి ఇరుదేశాలు ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. భారత ఉత్పత్తులపై ఉన్న 50 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. ఇరుదేశాలకు ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేసినట్లు ఆ ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నాయి.



కీలక పాత్ర పోషించిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తాజా మధ్యంతర ఒప్పందాన్ని చారిత్రాత్మక విజయంగా అభివర్ణించారు. ఇది భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని.. ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు, రైతులు, మత్స్యకారులకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఎగుమతులు పెరగడంతో దేశవ్యాప్తంగా మహిళలు, యువతకు లక్షలాది కొత్త ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. దుస్తులు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు ఉత్పత్తులు, సేంద్రియ రసాయనాలు, గృహాలంకరణ, చేతివృత్తుల ఉత్పత్తులు, ఎంపిక చేసిన యంత్రాలు వంటి కీలక రంగాలకు లాభదాయకమన్నారు. ఇక, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసేందుకు భారత్ అంగీకరించిందని అమెరికా తెలిపింది. తమ దేశం నుంచి భారీగా ఇంధనం, గ్యాసు దిగుమతి చేసుకునేందుకు

...మిగతా 2లో

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి..
కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్యలు
2

## భారత వ్యాక్సిన్‌లు అందక పోవడం మాపై ఆర్థిక భారాన్ని పెంచింది

పాకిస్తాన్ ఆరోగ్య మంత్రి ముస్తఫా కమాల్ వెల్లడి




**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7:** అప్పుల కోసం తిప్పలు పడుతున్న పాకిస్తాన్ భారత్ నుంచి అందుబాటు ధరల్లో లభించే వ్యాక్సిన్లు గతేడాది నుంచి లభించడం లేదని, తద్వారా తన దేశ ఆర్థిక వ్యవస్థపై అదనపు భారం పడుతోందని పాక్ ప్రభుత్వం పేర్కొంది. టీకాల దిగుమతుల కోసం ఏటా వందల మిలియన్ డాలర్లు ఖర్చవుతోందని, ఇది ఆర్థిక వ్యవస్థకు భారంగా

...మిగతా 2లో

## హెచ్‌పీఎం ఆయుధాన్ని రూపొందించిన చైనా

ఇది ఆకాశంలోని శాటిలైట్లను సైతం మాడ్చి మసి చేసేస్తుంది

వెల్లడించిన సౌత్ చైనా మార్నింగ్ మీడియా



**బీజింగ్, ఫిబ్రవరి 7:** ఆయుధాలు తయారు చేయడంలో ఏ దేశం సమర్థత దానిదే. ఈ రేసులో చైనా ముందు వరుసలోనే ఉందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే అది ఒక

...మిగతా 2లో

# హైటెక్... క్వాంటం వ్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వాములం' అని ఉద్వేగంగా ప్రసంగించారు.

**అమరావతి వేదికగా మరో చారిత్రాత్మక ఘట్టం**

రాష్ట్ర రాజధాని అమరావతి వేదికగా మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన అమరావతి క్వాంటం వ్యాలీ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి సాంకేతిక విప్లవం, యువత పాత్ర, భవిష్యత్తు ప్రణాళికలపై కీలక ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి తన ప్రసంగంలో విద్యార్థులపై ఉన్న నమ్మకాన్ని పునరుద్ఘాటించారు. నా ఆశలన్నీ విద్యార్థులపైనే ఉన్నాయి. ఒక చరిత్ర రాయాలన్నా, లేదా ఉన్న చరిత్రను తిరగరాయాలన్నా అది కేవలం యువతకే సాధ్యం అని ఆయన అన్నారు. మన యువత ప్రస్తుతం క్వాంటం వేగంతో దూసుకుపోతోందని, వారి ఉత్సాహమే రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా క్వాంటం కంప్యూటింగ్ ప్రాధాన్యతను వివరిస్తూ చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**హైటెక్ సిటీలా...**

గతంలో హైదరాబాద్ రూపురేఖలను హైటెక్ సిటీ ఏ విధంగా మార్చేసిందో, రాబోయే రోజుల్లో ఈ క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భారతదేశానికే గేమ్ ఛేంజర్గా మారబోతోందన్నారు. వచ్చే 40 ఏళ్ల




అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును చేపట్టామని, ఇక్కడి నుంచే ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందుతాయని తెలిపారు. 2030 నాటికి దేశానికి 2.5 లక్షల మంది క్వాంటం నిపుణులు అవసరమని, అందులో ఏపీ సింహభాగం వహించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఐటీ రంగంలో ఉన్న ప్రతి 100 మందిలో 35 మంది తెలుగువారే ఉండటం గర్వకారణమని అన్నారు. సాంకేతికతపై ప్రధాని నరేంద్ర మోదీకి ఉన్న అవగాహనను సీఎం కొనియాడారు. నేను ఎంతోమంది ప్రధాన మంత్రులతో పనిచేశాను, కానీ టెక్నాలజీపై ప్రధానికి ఉన్నంత అవగాహన మరెవరికీ లేదని ప్రశంసించారు. వాజపేయి హయాంలో టెలికమ్యూనికేషన్ రంగంలో వచ్చిన మార్పుల తరహాలోనే, ఇప్పుడు మోదీ నాయకత్వంలో 4జీ, తదుపరి తరం సాంకేతికతలతో దేశం పురోగమిస్తోందని అన్నారు.

**16న ప్రముఖ టెక్ దిగ్గజం బిల్ గేట్స్ అమరావతికి రాక...**

ఈ నెల 16న ప్రముఖ టెక్ దిగ్గజం బిల్ గేట్స్ అమరావతికి రానున్నారు.ఏప్రిల్ 14న మరో రెండు క్వాంటం సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. ఇంకా క్వాంటం మిషన్ కోసం టీసీఎస్ , ఐబీఎం , ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలతో చర్చిస్తున్నామని.. ఈ ఏడాది చివరి నాటికి మొదటి క్వాంటం కంప్యూటర్ అందుబాటులోకి రావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, నారాయణ, కందుల దుర్గేష్, పద్మశ్రీ గ్రహీత ప్రొఫెసర్ కామకోటి తదితరులు పాల్గొన్నారు. ఐటీ శాఖను మంత్రి లోకేష్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేశ్, ఐఐటీ, టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థల ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన, ఆంధ్రప్రదేశ్ను భవిష్యత్ సాంకేతిక హబ్గా మార్చే ప్రయాణంలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

# 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ రోడ్మ్యాప్

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్ఠాత్మక సంస్థలను దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించనున్నట్లు వెల్లడించారు. బయో-టెక్నాలజీ రంగం కోసం రూ.10,000 కోట్లు కేటాయించామన్నారు ఇది దేశంలో తదుపరి పారిశ్రామిక విప్లవానికి నాంది కానుందని, భారత్ ఇప్పటికే బయో-మాన్యుఫ్యాక్చరింగ్లో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో నగరాల అభివృద్ధి, డ్రోన్ల ద్వారా భూముల రికార్డుల మ్యాపింగ్ కోసం ఈ మిషన్ ప్రారంభించినట్లు తెలిపారు. పారిశ్రామిక డీకార్బనైజేషన్ కోసం కార్బన్ క్యాప్చర్ ప్రాజెక్టుకు రూ. 20,000 కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. క్రీడలు - ప్రపంచ స్థాయి పోటీ:భారత్ ఇప్పుడు క్రీడల్లో ప్రపంచ దేశాలతో పోటీపడుతోందని మంత్రి కొనియాడారు. 2036 ఒలింపిక్స్కు ఆతిథ్యం ఇచ్చే దిశగా భారత్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని, ఇందుకోసం ఒక ప్రత్యేక 'గవర్నింగ్ బాడీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఒక రైతు మరియు న్యాయవాది కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా, ఈ బడ్జెట్ వ్యవసాయ రంగానికి మరియు సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

**దేశంలోనే మొదటి క్వాంటం టెక్నాలజీ హబ్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్**

అమరావతిలో దేశంలోనే మొదటి క్వాంటం టెక్నాలజీ హబ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 40,000 కోట్లతో దేశవ్యాప్త హబ్ల ఏర్పాటులో ఏపీకి కీలక పాత్ర ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ అన్నారు. తీర ప్రాంతాల్లో లభించే అరుదైన ఖనిజాల వెలికితీత, ప్రాసెసింగ్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.వ్యవసాయం, ఆకుకూరంగంలో ఏపీ వాటా 40% అని దీనిని బ్లూ ఎకానమీ ద్వారా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కోకో ఉత్పత్తిలో ఏపీ (40%) ఇప్పటికే ముందుందని, కొబ్బరి సాగులో ఇతర రాష్ట్రాల తరహాలో ప్రోత్సాహం ఉంటుందన్నారు. నగరాల అభివృద్ధికి నేరుగా నిధుల సేకరణ కోసం తొలిసారిగా బాండ్ల విధానాన్ని బడ్జెట్లో ప్రస్తావించారన్నారు. ప్రపంచం మాంద్యంలో ఉన్నా భారత్ 7% వృద్ధి నమోదు చేయడం ద్వారా అభివృద్ధికి నిదర్శనం అన్నారు. రవాణా, రక్షణ, గ్రామీణాభివృద్ధి రంగాలకు అత్యధిక నిధులు బడ్జెట్లో కేటాయింపులు జరిగాయని అన్నారు. సామాజిక సంక్షేమను దృష్టిలో పెట్టుకొని లఖ్పతి దీదీ పథకం ద్వారా 1.5 కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చే లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. ఆటోమేటెడ్ వీల్ చైర్స్ పంపిణీ, మెంటల్ హెల్త్ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ బడ్జెట్లో తీసుకున్నారన్నారు. 2047 నాటికి 'వికసిత భారత్' సాధించడమే ఈ బడ్జెట్ లక్ష్యం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్, బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జి కిలారి దిలీప్, సోషల్ మీడియా ఇంఛార్జి అడుసుమిల్లి కేశవ్ కాంత్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పాతూరి నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ తదితరులు వేదిక ను అలంకరించారు. అనంతరం సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ మీటింగ్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ముఖ్య ప్రసంగం చేశారు.

# కూటమి ప్రభుత్వం విజయాలు మరో 20 ఏళ్లు కొనసాగాలి

(మొదటి పేజీ తరువాయి)



నిర్మలా సీతారామన్ బడ్జెట్ రూపొందించారని చెప్పారు. రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులకు రూ.10,134 కోట్లు, అమరావతి కోసం రూ.1,120 కోట్లు బడ్జెట్లో కేటాయిచారని తెలిపారు. కేంద్రం సాయంతో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ విజయాలు మరో 20 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని, పండ్లు కాసే సమయానికి కసాయికి అప్పగించవద్దని విజ్ఞప్తి చేశారు. పోలవరం నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ జనవరిలో రూ.52 కోట్లు లాభాలు సాధించిందని గుర్తు చేశారు.

# మాది బుల్లెట్ ట్రైన్ సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

రాజధానిగా ఎందుకు మార్చకూడదు?' అని ధైర్యంగా ప్రశ్నించారు. ఆ ఒక్క ప్రశ్న చరిత్రను మార్చేసింది. మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలు భారత్కు వచ్చాయి, లక్షల ఉద్యోగాలు వచ్చాయి. ఒక నగరం రూపురేఖలే కాకుండా ప్రపంచంలో భారతదేశ స్థాయినే మార్చేసిన ఐటీ విప్లవం మొదలైంది. ఆ దార్శనిక నాయకుడే మన ముఖ్యమంత్రి చంద్రబాబు' అని వివరించారు.

'ఈ రోజు, మరింత లోతైన సాంకేతికతలు, పెద్ద సవాళ్లు, గొప్ప అవకాశాలతో నిండిన కొత్త శకంలో, ఆయన మరో కీలక ప్రశ్న సంధించారు. 'భారత్ క్వాంటం విప్లవాన్ని అనుసరించడం కాదు, ఎందుకు నాయకత్వం వహించకూడదు?' అని అడిగారు. ఆ ప్రశ్నకు సమాధానమే ఈ అమరావతి క్వాంటం వ్యాలీ' అని లోకేశ్ ఉద్ఘాటించారు.

**సీఎం ముందుచూపు అమోఘం**

ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకుంటూ, 'ముఖ్యమంత్రి ప్రొఫెసర్ కామకోటితో సమావేశం తర్వాత నన్ను పిలిచి, క్వాంటం ఎకోసిస్టమ్ను సృష్టించాలని చెప్పారు. అప్పుడు నేను వెంటనే నా ఫోన్ తీసి, 'క్వాంటం కంప్యూటింగ్ అంటే ఏమిటో ఒక పేజీలో వివరించండి' అని చాట్జీపీటీని అడిగాను. ఆ సమాధానం చూశాక, తర్వాతి తరం టెక్నాలజీ ఎక్కడ ఉందో అర్థం చేసుకోవడంలో మన సీఎం అంత ముందున్నారన్న విషయం అర్థమైంది. ఇతరులు క్వాంటం అంటే ఏమిటో ఇంకా చర్చిస్తుంటే, ఈ మిషన్కు భారతదేశం ఎలా నాయకత్వం వహించాలనే దానిపై మన ముఖ్యమంత్రి అప్పుడే ప్రణాళికలు రచిస్తున్నారు. అదే ఆయన నాయకత్వ పటిమ, ముందుచూపు' అని లోకేశ్ ప్రశంసించారు.

**మాది బుల్లెట్ ట్రైన్ సర్కార్**

ఆంధ్రప్రదేశ్కు ఉన్న రెండు ప్రధాన బలాల గురించి లోకేశ్ వివరిస్తూ, 'మొదటిది, నిరూపితమైన ట్రాక్ రికార్డ్ ఉన్న చంద్రబాబు నాయకత్వం. ఇక్కడికి వచ్చే పెట్టుబడిదారులు కేవలం వాగ్దానాలు వినరు, చరిత్ర సృష్టించడం చూస్తారు. రెండవది, పనులను పూర్తి చేయడంలో మాకున్న అసమానమైన వేగం. ఇతర రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే, ఆంధ్రప్రదేశ్లో మాత్రం 'డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' ఉంది' అని అన్నారు.ఈ వేగానికి రెండు ఉదాహరణలు ఇస్తూ, 'దేశంలోనే అతిపెద్ద ఎఫ్డీఐ అయిన 15 బిలియన్ డాలర్ల గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టును 12 నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చాం. కేవలం ఒక నెల ఆలస్యమైనా, 13 నెలల్లోనే పూర్తి చేసి చరిత్ర సృష్టించాం. మరో రాష్ట్రంలో దశాబ్దానికి పైగా నిలిచిపోయిన ఆర్సెల్ మిట్టల్ ప్రాజెక్టును కేవలం ఏడాది వ్యవధిలోనే ఏపీలో పూర్తి చేసి చూపించాం. ఇతర చోట్ల అసాధ్యం అనిపించింది ఇక్కడ వాస్తవరూపం దాల్చింది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ ఒకసారి కమిట్ అయితే, దార్శనికతకు వేగం తోడవుతుంది' అని వివరించారు. రాష్ట్రానికి వచ్చే ఏ ప్రాజెక్టునైనా తమ ఉమ్మడి ప్రాజెక్టుగా భావించి, అడ్డంకులు తొలగించి, అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

# శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు రండీ సీఎం ఆదేశం

**విజయవాడ, మనంప్రత్యేక ప్రతినిధి:** ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేశ్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు నేడు అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు సీఎం చంద్రబాబుకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికతో పాటు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆయనకు ఆశీర్వచనం అందించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా హాజరుకావాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సీఎం చంద్రబాబును ఆహ్వానించారు.

# జగన్కు జంగిల్ రాజ్ అవార్డు ఇవ్వాలి: మంత్రి కొల్లు రవీంద్ర

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. ''బూతులు తిట్టి రెచ్చగొట్టి తన్నులు తిన్న వారి పరామర్శకు వెళ్తూ విద్వేషాల వెనుక తానే ఉన్నానని జగన్ చాటుకుంటున్నారు. తెనాలిలో బ్లేడ్ బ్యాచ్ పరామర్శకు వెళ్లి తాను అలాంటి వారినే ప్రోత్సహిస్తాననే సందేశమిచ్చారు. ఇలాంటి చర్యల వల్లే 151 నుంచి 11కి ఆ పార్టీ పడిపపోయింది. ఇకనైనా వైకాపా బుద్ధి తెచ్చుకోకుంటే అథఃపాతాళానికి పడిపోవడం ఖాయం'' అని మంత్రి అన్నారు.

**ఇష్టానుసారం వెళ్తానంటే ఊరుకోవాలా..?: హోంమంత్రి అనిత**

జగన్ పర్యటనలకు పోలీసుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోవడం లేదని హోంమంత్రి అనిత అన్నారు. ఇంటిమేషన్ను పర్మిషన్గా చిత్రీకరించుకుంటున్నారని పేర్కొన్నారు.జగన్ పర్యటనలను ఎక్కడా అడ్డుకోవడం లేదు. రప్పా రప్పా అంటూ మాట్లాడితే చట్ట ప్రకారం వెళ్లకుండా.. చూస్తూ ఊరుకోవాలా? జగన్ ప్రదర్శనల వల్ల పోతున్న ప్రాణాలకు ఎవరు సమాధానం చెబుతారు..?'' అని మంత్రి ప్రశ్నించారు.

# కుదిరిన భారత్-అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

అంగీకరించినట్లు వెల్లడించింది. తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని తెలిపారు.

**వీటిపై ఎలాంటి రాయితీలు లేవు..**

తాజా ఒప్పందంలో భాగంగా మొక్కజొన్న, గోధుమ, బియ్యం, సోయా, సుగంధ ద్రవ్యాలు, ధాన్యాలు, నూనెగింజలు, పౌల్ట్రీ, పాలు, జున్ను, ఇథనాల్, పొగాకుతో పాటు కొన్నిరకాల కూరగాయలు, మాంసం వంటి వ్యవసాయ, పాల ఉత్పత్తులపై సుంకాల విషయంలో అమెరికాకు ఎలాంటి రాయితీలు ఇవ్వలేదని గోయల్ తెలిపారు. అన్ని వాణిజ్య చర్చల్లో రైతుల ప్రయోజనాలకే తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

**అదనపు సుంకాల తొలగింపు**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో గతేడాది భారత వస్తువులపై 25 శాతం అదనపు సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. తాజా ఒప్పందం నేపథ్యంలో వాటిని తొలగిస్తున్నట్లు యూఎస్ పేర్కొంది. ఈమేరకు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారని శ్వేత సౌధం పేర్కొంది. ఇది ఫిబ్రవరి 7 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే రానున్న 10 ఏళ్లలో రక్షణ సహకారం విస్తరించుకునేందుకు ఇరుదేశాలు ఓ ఫ్రేమ్ వర్క్ కు కట్టుబడి ఉన్నట్లు ఆ సంయుక్త ప్రకటన తెలియజేసింది.

భారత వ్యాక్సిన్లు అందక పోవడం

# మాపై ఆర్థిక భారాన్ని పెంచింది

(మొదటి పేజీ తరువాయి)

మారిందని వ్యాఖ్యానించింది. 'ప్రస్తుతం ఏటా దాదాపు 400 మిలియన్ డాలర్లతో వ్యాక్సిన్లను దిగుమతి చేసుకుంటున్నాం. వీటిలో 49 శాతం ఖర్చులను గావీ(గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్స్ అండ్ ఇమ్యూనైజేషన్) ద్వారా పనిచేసే అంతర్జాతీయ సంస్థలు, మిగతా 51శాతం వాటా ప్రభుత్వం భరిస్తోంది. స్థానికంగా టీకా ఉత్పత్తి ప్రారంభించకపోతే.. 2031 నాటికి దిగుమతి కోసం దాదాపు రూ.10వేల కోట్లు (1.2 బిలియన్) ఖర్చు పెట్టాల్సి ఉంటుంది' అని పాక్ ఆరోగ్య మంత్రి ముస్తఫా కమాల్ వెల్లడించారు. ప్రపంచంలోని అత్యంత పేద దేశాల్లోని పిల్లలకు టీకాలు అందించేందుకు పనిచేసే గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్స్ అండ్ ఇమ్యూనైజేషన్ (గావీ) సాయంతో పాకిస్థాన్ టీకాలను సేకరించేది. వీటిలో ఎక్కువగా భారత్ నుంచే వస్తాయని, అవి అందుబాటు ధరల్లో ఉంటాయని పాక్ మంత్రి పేర్కొన్నారు. కరోనా సమయంలో లక్షలాది కొవిడ్ టీకాలను భారత్ నుంచి సేకరించడంలో గావీ సహాయం చేసిందన్నారు. దాతల మద్దతుపై ఆధారపడకుండా స్థానికంగా టీకాల తయారీకి సన్నాహాలు ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాకిస్థాన్ ప్రభుత్వం తమ పౌరులకు 13 రకాల టీకాలు ఉచితంగా అందిస్తోంది. వీటిలో ఒక్కటి కూడా స్థానికంగా తయారు కావడం లేదు.

# తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి.. కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ సంచలన వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి ఘటనపై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను టార్గెట్ చేస్తూ, చీఐఐదీ రిపోర్ట్ ఆధారంగా అవినీతి, టెండర్ లో మినహాయింపులు మరియు నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని ఆరోపించారు.. లడ్డూల తయారీకి ఉపయోగిస్తున్న నెయ్యిలో కల్తీ జరిగిందన్న ఆయన.. ఈ వ్యవహారంలో వైసీపీ నేతల వాదనలు హాస్యాస్పదంగా ఉన్నాయని మండిపడ్డారు.. వైసీపీ నేతల్లా అమ్మనా భూతులు తిట్టాలా..? లడ్డూ విషయంలో చాలా క్లియర్ గా ఉన్నాం.. కల్తీ నెయ్యి విషయంలో పెద్ద ఎత్తు అవకతవకలు జరిగాయని పేర్కొన్నారు.

వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్రెడ్డి కల్తీ జరిగిందని ఒప్పుకున్నారు.. ఆ ముగ్గురు ఆ సమయంలో కలసి పని చేశారని తెలిపారు శ్రీనివాస వర్మ.. కానీ, ఇప్పుడు వైసీపీ నేతల మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి.. జంతువుల కొవ్వు కలిసిందని చీఐఐదీ రిపోర్టు బయట పెట్టింది... దాన్నే ముఖ్యమంత్రి చంద్రబాబు బయట పెట్టారు.. ఆ రిపోర్టును కూటమి ప్రభుత్వం ఏమీ తయారు చేయలేదు కదా? అని ప్రశ్నించారు.. భోలే బాబాకు అసలు పాల ఉత్పత్తి లేదు.. డైరీ లేదు... పాలు లేదు కాని.. నెయ్యి చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు..

వైఎస్ జగన్కు క్లీన్చీట్ ఎవరు ఇచ్చారు.. చూపించండి? అని నిలదీశారు శ్రీనివాస వర్మ.. అయితే, వైవీ సుబ్బారెడ్డి కల్తీ జరిగిందని.. తప్పు చేశామని ఒప్పుకున్నారు.. జగన్కు ఏంటి బాధ.. రికార్డులను ట్యాంపరింగ్ చేస్తే శిక్ష తప్పదు.. అలాంటి అవకాశం లేదు అని స్పష్టం చేశారు.. టెండర్లు నిబంధనలలో పెద్దఎత్తున మార్పులు చేశారు.. కేవలం అవినీతి కోసం అలా చేశారు.. ఆ నెయ్యితోనే స్వామివారికి హారతి ఇస్తాం... అలాంటి నెయ్యిని కల్తీ చేశారు అని మండిపడ్డారు.. 2022లో రిపోర్ట్ ఇస్తే.. ఎందుకు చర్యలు తీసుకోలేదు..? అని ప్రశ్నించారు.. అర్హత లేనివారికి ఎలా నెయ్యి కాంట్రాక్టు ఇస్తారు...? అని నిలదీశారు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ.

# హెచ్పీఎం ఆయుధాన్ని రూపొందించిన చైనా

(మొదటి పేజీ తరువాయి)

శక్తిమంతమైన ఆయుధాన్ని అభివద్ధి చేసింది. భూమి నుంచే శాటిలైట్లను ధ్వంసం చేయగల హై-పవర్ మైక్రోవేవ్ వెపన్ సిస్టమ్ తయారుచేసింది. ఈ మేరకు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పేర్కొంది. క్షిపణులు, తుపాకులను మించిన అధునాతన ఆయుధాలపై దష్టి సారించిన పలు దేశాల సైన్యాలు తక్కువ ఖర్చుతో కూడిన శక్తిమంతమైన ఆయుధాల వైపు దష్టిసారించాయి. ఈ నేపథ్యంలో హై-పవర్ మైక్రోవేవ్ వెపన్స్ సిద్ధం అవుతున్నాయి.

ఈ కాన్సెప్ట్ లో చైనాలోని నార్త్ వెస్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ టెక్నాలజీలోని వాంగ్ గ్యాంగ్ బృందం టీపీజీ1000సీ వ్యవస్థను అభివద్ధి చేసింది. ఈ డివైజ్ నుంచి సుదీర్ఘంగా మైక్రోవేవ్ పల్స్ జనరేట్ అవుతుంటాయి.

నాలుగు మీటర్ల పొడవు, ఐదు టన్నుల వరకు బరువు ఉండే ఈ పరికరం.. ఒక నిమిషం పాటు 20 గిగావాట్ల శక్తిని ఎలాంటి ఆటంకం లేకుండా అందించగలదు. ప్రస్తుతం ఉన్న ఈ తరహా వ్యవస్థలు భారీ పరిమాణంతో.. కొన్ని సెకన్ల వరకు మాత్రమే శక్తిని ఉత్పత్తిచేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చెందిన స్టార్లింక్ శాటిలైట్లపై చైనాలో ఎప్పటినుంచో ఆందోళన వ్యక్తం అవుతోంది. అవి దేశభద్రతకు ముప్పుగా మారాయని ఆ దేశ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

దాంతో స్టార్ లింక్ కిల్లర్ను తయారు చేసుకోవాలనే వాదన ఎప్పటినుంచో ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ఆయుధం గురించి కథనం రావడం గమనార్హం.

భూ దిగువ కక్ష్యలో ఉండే ఉపగ్రహాలకు ఈ మైక్రోవేవ్ వెపన్ అంతరాయం కలిగించగలదు. ధ్వంసం కూడా చేయగలదని మీడియా కథనం పేర్కొంది. ట్రక్కులు, నౌకలు, అంతరిక్షం నుంచి కూడా ఈ వ్యవస్థను మోహరించవచ్చని తెలుస్తోంది. టీపీజీ1000సీ కన్నా ముందు చైనా వద్ద హరికేన్ సిరీస్ హై పవర్ మైక్రోవేవ్ (హెచ్పీఎం) ఆయుధాలున్నాయి. స్వల్పశ్రేణి గగనతల రక్షణ కోసం వాటిని రూపొందించారు.

# 51 మంది మావోయిస్టుల లొంగుబాటు

**బస్తర్, ఫిబ్రవరి 7:** మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్ గఢ్ జిల్లా బస్తర్ డివిజన్లో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారం లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్పూర్లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్ షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా, బీజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కార్డెక్స్ వైర్లు, జెలటిన్ స్టిక్లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు రూ.50వేల తక్షణ సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు.



# పగలే దర్శనమీయనున్న తోకచుక్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** ఈ జనవరి నెలలోనే శాస్త్రవేత్తలు కనుగొన్న ఒక తోకచుక్క సూర్యుడి దిశగా దూసుకు పోతూ ఏప్రిల్లో ప్రకాశవంతంగా కనిపించే అవకాశం ఉంది. సి/2026 ఏ1 (మ్యాప్స్) అనే ఈ తోకచుక్క క్రాయిజ్ తోకచుక్కల తరగతికి చెందింది. ఆ తరగతిలో దేదీప్యమానమైన అనేక తోకచుక్కలుంటాయి. తాజాగా గుర్తించిన మ్యాప్స్ తోకచుక్క.. సూర్యుడి చుట్టూ అత్యంత దీర్ఘవృత్తాకార కక్ష్యలో పరిభ్రమిస్తోంది. భానుడి దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్లో.. సూర్యుడి ఉపరితలానికి కేవలం 1.2 లక్షల కిలోమీటర్ల దూరంలోకి వెళుతుంది. సూర్యుడి వేడికి విచ్ఛిన్నం కాకుంటే.. ఏప్రిల్ ఆరంభంలో అది సాయం సంధ్యవేళ ఆకాశంలో వెలుగులీనుతూ కనిపిస్తుంది. దక్షిణార్ధగోళ దేశాలవారు దాన్ని సులువుగా వీక్షించొచ్చు.

# బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరించిన టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు

**హైదరాబాద్/తిరుపతి, ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో



టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు గోడ పత్రికలను మరియు ఆహ్వాన పత్రికలను శనివారం జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అంచనా వేసి ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టాలని కోరారు. చలువ పందిళ్లు, క్యూ లైన్లు, తాగునీరు, అన్నప్రసాదాలు, పటిష్ట సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎస్వీ ఆలయ ఎల్.ఏ.సి ప్రెసిడెంట్ ఏ. వి. రెడ్డి, ఏఈవో రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్స్ నిరంజన్, హరికృష్ణ, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 10న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ఈ సందర్భంగా తెల్లవారుజామున వేకువ జామున స్వామివారిని మేల్కొలిపి, అనంతరం ఆగమోక్తంగా కార్యక్రమాలు చేపడుతారు. ఉదయం 07.00 గం.ల నుండి 10.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడుతారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. ఉదయం 11 గం.ల నుండి సాయంత్రం 05.00 గం.ల వరకు సర్వదర్శనానికి భక్తులను అనుమతిస్తారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.

# శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



### ఫిబ్రవరి 8న ధ్వజారోహణం

**తిరుపతి, ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఫిబ్రవరి 8 నుండి 17వ తేదీ వరకు ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. అంకురార్పణం సందర్భంగా సాయంత్రం మూషిక వాహనంపై శ్రీ వినాయకస్వామివారు పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆ తరువాత శాస్త్రోక్తంగా అంకురార్పణం జరిగింది.

### ఫిబ్రవరి 8న ధ్వజారోహణం :

ఫిబ్రవరి 8న ఉదయం 6.05 గంటలకు మకర లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు పల్లకీ ఉత్సవం, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహన సేవ జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక అధికారి డి. ఫణి కుమార్ నాయుడు, సూపరింటెండెంట్ కె.పి. చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# ఆక్రమణల క్రమబద్ధీకరణపై రెవెన్యూ అధికారులు పూర్తి దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెగ్యులరైజేషన్ (క్రమబద్ధీకరణ) ప్రక్రియ లో భాగంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాల సమావేశం మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో కలసి జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసిల్దార్లు, ఆర్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెగ్యులరైజేషన్ (క్రమబద్ధీకరణ) ప్రక్రియ మరియు పట్టాల పంపిణీపై అధికారులు పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మరియు క్షేత్రస్థాయిలో ఉన్న అడ్డంకులను తొలగించాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని అర్హత కలిగిన దరఖాస్తులకు సంబంధించి ఈ నెల 18వ తేదీ లోగా పట్టాలు పంపిణీకి సిద్ధం చేయాలని మిగిలిన వాటిని ఈ మార్చి 31వ తేదీలోగా పూర్తిస్థాయిలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

ప్రభుత్వ భూములను అనధికారికంగా ఆక్రమించి నిర్మించిన ఇళ్లు లేదా చేసుకున్న సాగును, నిర్దిష్ట రుసుము చెల్లించి చట్టబద్ధం చేయడానికి, క్షేత్రస్థాయిలో ఉన్న అడ్డంకులను తొలగించి లబ్ధిదారులకు వారి బకాయిల వివరాలను తెలియజేస్తూ నోటీసులు పంపించడం, పాక్షికంగా చెల్లింపులు చేసిన దరఖాస్తుదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చెల్లింపులు క్లియర్ కాని దరఖాస్తుదారుల కోసం ప్రత్యేక బృందాల ద్వారా క్రమబద్ధీకరణ పై అవగాహన కలిగించాలన్నారు.

జీవో 388 పరిధిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించని యెడల వారిని జీవో 388 పరిధి నుంచి తొలగించి, వారిని జీవో 30 కింద కొత్తగా దరఖాస్తు చేసుకోమని సూచించాలని స్పష్టం చేశారు

గాజువాక ప్రాంతంలో జీవో 45 కింద ఆమోదం పొందిన దాదాపు 1,000 పట్టాలను సిద్ధం చేసి, ఈ నెల 18వ తేదీ నాటికి పంపిణీకి సిద్ధంగా ఉంచాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జీవో 296 మరియు 388 కింద ఉన్న కన్వేయన్స్ డీడ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, సుమారు 2,000 కన్వేయన్స్ డీడ్లను మార్చి నెలాఖరు కల్లా పూర్తి చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియలో ఉన్న పెండింగ్ పనులను ఈ నెల చివరి నాటికి ప్రాథమికంగా ముగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జీవో 84 మరియు 27 ప్రకారం యు ఎల్ సి భూములపై అధికారులతో సమీక్షించారు అదేవిధంగా 22ఎ డీ-నోటిఫికేషన్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్స్ పై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# ప్రభుత్వ భూములలో అభ్యంతరం లేని ఆక్రమణల క్రమబద్ధీకరణ

- రెవెన్యూ అధికారులు పూర్తి దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 7 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెగ్యులరైజేషన్ (క్రమబద్ధీకరణ) ప్రక్రియ లో భాగంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాల సమావేశం మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో కలసి జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసిల్దార్లు, ఆర్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెగ్యులరైజేషన్ (క్రమబద్ధీకరణ) ప్రక్రియ పట్టాల పంపిణీపై అధికారులు పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని క్షేత్రస్థాయిలో ఉన్న అడ్డంకులను తొలగించాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని అర్హత కలిగిన దరఖాస్తులకు సంబంధించి ఈ నెల 18 లోగా పట్టాలు పంపిణీకి సిద్ధం చేయాలని మిగిలిన వాటిని ఈ మార్చి 31లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ భూములను అనధికారికంగా ఆక్రమించి నిర్మించిన ఇళ్లు లేదా చేసుకున్న సాగును, నిర్దిష్ట రుసుము చెల్లించి చట్టబద్ధం చేయడానికి, క్షేత్రస్థాయిలో ఉన్న అడ్డంకులను తొలగించి లబ్ధిదారులకు వారి బకాయిల వివరాలను తెలియజేస్తూ నోటీసులు పంపించడం, పాక్షికంగా చెల్లింపులు చేసిన దరఖాస్తుదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చెల్లింపులు క్లియర్ కాని దరఖాస్తుదారుల కోసం ప్రత్యేక బృందాల ద్వారా క్రమబద్ధీకరణ పై అవగాహన కలిగించాలన్నారు.జీవో 388 పరిధిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించని యెడల వారిని జీవో 388 పరిధి నుంచి తొలగించి, వారిని జీవో 30 కింద కొత్తగా దరఖాస్తు చేసుకోమని సూచించాలని స్పష్టం చేశారు

గాజువాక ప్రాంతంలో జీవో 45 కింద ఆమోదం పొందిన దాదాపు 1,000 పట్టాలను సిద్ధం చేసి, ఈ నెల 18 నాటికి పంపిణీకి సిద్ధంగా ఉంచాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.జీవో 296 మరియు 388 కింద ఉన్న కన్వేయన్స్ డీడ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, సుమారు 2,000 కన్వేయన్స్ డీడ్లను మార్చి నెలాఖరు కల్లా పూర్తి చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియలో ఉన్న పెండింగ్ పనులను ఈ నెల చివరి నాటికి ప్రాథమికంగా ముగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జీవో 84 మరియు 27 ప్రకారం యు ఎల్ సి భూములపై అధికారులతో సమీక్షించారు అదేవిధంగా 22ఏ డీ-నోటిఫికేషన్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్స్ పై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# చెన్నైలో మారక్స్ విగ్రహం ఎదుట సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



- కార్యక్రమంలో పాల్గొన్న తమిళనాడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి షణ్ముగం

**తిరుపతి, ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** ఈనెల 12న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తిరుపతి జిల్లా సిఐటియు నేతలు తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని మారక్స్ విగ్రహం ఎదుట పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తమిళనాడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి షణ్ముగం పాల్గొన్నారు. శుక్రవారం నాడు మారక్స్ విగ్రహాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించిన విషయం విధితమే విధితమే. గతంలో ముఖ్యమంత్రి స్టాలిన్ సిపిఎం పార్టీకి ఇచ్చిన హామీ మేరకు చెన్నైలోని ఎగ్ మోర్ మ్యూజియంలో మారక్స్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం ఎదుట సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, రాష్ట్ర కమిటీ సభ్యులు జి. బాలసుబ్రమణ్యం, వి. చంద్రశేఖర్, డాక్టర్ టి. రవీంద్ర కువమార్ తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు తనిఖీలు



**చోడవరం, ఫిబ్రవరి 7 మనం ప్రతినిధి :** చోడవరం న్యాయస్థానంలో సముదాయంలో గల సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సాధారణ తనిఖీల్లో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు విచ్చేశారు. చోడవరం అదనపు జిల్లా కోర్టు నందు ఇకపైన ఎన్.డి.పి.ఎస్. బెయిల్స్ ఫైల్ చేసుకొనుటకు ఆదేశాలు జారి చేశారు. ఈ ఆదేశాలుతో ఇకపై ఎన్.డి.పి.ఎస్. (గంజాయి, మాదక ద్రవ్యాల) కేసులు సత్వర విచారణ మరియు పోలీస్ లకు ఛార్జ్ షీట్ వేసుకొనుటకు, సాక్షులకు అందుబాటులో ఉంటుందని న్యాయమూర్తులు న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. దిని పై చోడవరం బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తపరచి, ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజునడ సన్మానించారు. అనంతరం జిల్లా జడ్జి స్వయం భు విగ్నేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు జరిపారు. జిల్లా జడ్జి ని దేవస్థానం ఈ.వో ఎస్.వి.వి సత్యనారాయణమూర్తి ఆలయ మర్యాదలతో సాదరంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి హరి నారాయణ, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి గౌరీ శంకర్రావు, జూనియర్ సివిల్ జడ్జి జి స్వర్ణ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. సూర్య కళ, 9వ అదనపు జిల్లా కోర్టు ఏపీపీ చీపురుపల్లి సూర్యనారాయణ సీనియర్ న్యాయవాదులు కాండ్రేగుల డేవిడ్, బార్ అసోసియేషన్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించిన టిటిడి నూతన ఈవో, మంత్రి



**తిరుమల, ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** టిటిడి ఈవో ఎం. రవిచంద్ర, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో కలిసి శనివారం మాతృశ్రీ తరిగొండ వేంగమాంబ అన్నప్రసాద భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించిన ఈవో, అనంతరం భక్తులతో నేరుగా మమేకమై అన్నప్రసాదం రుచి, నాణ్యత, పరిమాణం, వడ్డన విధానాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈవో వద్ద భక్తులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. తదుపరి అన్నప్రసాద విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులతో, ప్రత్యేకంగా శ్రీవారి సేవకులతో ఈవో మాట్లాడి వారి సేవలను అభినందించారు. అనంతరం తాగునీరు, ఆహార పరీక్షా ప్రయోగశాలను సందర్శించిన ఈవో, వివిధ ప్రమాణాలపై ఆహార పదార్థాల పరీక్షా ప్రక్రియను ఏవిధంగా నిర్వహిస్తారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆక్టోపస్ భవనం నుండి కృష్ణతేజ సర్కిల్ వరకు ఉన్న బయటి క్యూ లైన్లను పరిశీలించిన అనంతరం ఈవో వైకుంఠం క్యూ కాంప్లెక్స్లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ను సందర్శించారు. అక్కడ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, హెడ్ కౌంట్ తదితర విశ్లేషణ వ్యవస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా అమెరికాలో ఉన్న దాత వి. జయప్రకాశ్ తో వర్చువల్గా మాట్లాడారు. అనంతరం పీఏసీ-5ను సందర్శించిన ఈవో, లాకర్లు, కల్యాణకట్ట, అన్నప్రసాదం, స్మార్ట్ షూ కీపింగ్ సెంటర్ వంటి సౌకర్యాలను పరిశీలించి, భక్తుల సౌకర్యార్థం మరింత సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.-ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలి

- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, ఫిబ్రవరి 07మనం న్యూస్ :** చదువుకోవడానికి వయస్సుతో సంబంధం లేదు, ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పిలుపునిచ్చారు. శనివారం వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అక్షరాంధ్ర' కార్యక్రమంలో భాగంగా స్థానిక సోమిశెట్టి నగర్ లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన అక్షరాభ్యాస కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా అభ్యాసకులతో మాట్లాడి, వారిలో మరింత ఉత్సాహాన్ని నింపారు. డిసెంబర్ 2 వ తేదీ నుండి తరగతుల ప్రారంభమయ్యాయని, ఇప్పటికీ రెండు నెలలు అయ్యిందని ఇంతవరకు ఏం నేర్చుకున్నారని కలెక్టర్ మహిళలను ఆరా తీశారు.. పేర్లు రాయడం, నెంబర్లు రాయడం, చిన్న చిన్న పదాలు రాయడం లాంటివి నేర్చుకున్నామని కలెక్టర్ కి తెలిపారు. ప్రతి ఒక్కరు పట్టుదలతో 'ఆవు', 'అమ్మ', 'పండు', 'పిట్ట' వంటి పదాలను బోర్డుపై రాయడం అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. చదువు అనేది ఒక నిరంతర ప్రక్రియ అని, నేర్చుకోవాలనే తపన ఉంటే ఏ వయస్సులోనైనా చదువుకొని విజయం సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న మహిళలో కొంతమంది పొదుపు సంఘాలలో ఉంటారని వారు చదువు నేర్చుకోవడం వల్ల పొదుపు సంఘం ద్వారా ఎంత లోన్ వచ్చింది, ఎంత వడ్డీ అవుతుందనే విషయాలను స్పష్టంగా తెలుసుకోవచ్చునన్నారు. ఇక్కడ చదువు నేర్చుకుంటున్న అభ్యాసకులు చదువు బాగా ఆసక్తితో నేర్చుకుంటున్నారని, బోర్డ్ మీద పదాలు కూడా చాలా బాగా రాస్తున్నారని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా చదువుకొని ఫిబ్రవరి 28 వ తేదీ నిర్వహించే ప్రీ ఫైనల్ పరీక్ష, మార్చి నెల 29 వ తేదీ నిర్వహించే ఫైనల్ అసెస్మెంట్ పరీక్ష బాగా రాయాలని కలెక్టర్ మహిళలను ప్రోత్సహించారు. కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి పూర్తిగా న్యాయం చేస్తాం



- రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహార్

**తుగ్గలి, ఫిబ్రవరి 07(మనం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల రమేష్ కుటుంబానికి పూర్తిగా న్యాయం చేస్తామని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహార్ అన్నారు.తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామంలో ఇటివలె చోటుచేసుకున్న దుర్ఘటన నేపథ్యంలో రాష్ట్ర షెడ్యూల్ క్యాస్ట్ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహార్ శనివారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాధితుడు టీఎం రమేష్ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ధైర్యపరిచారు.ఛైర్మన్ కె.ఎస్.జవహార్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని రకాల పరిహారాలు, సంక్షేమ పథకాల లబ్ది తక్షణమే అందేలా చర్యలు తీసుకుంటామని కుటుంబానికి హామీ ఇచ్చారు. రమేష్ మృతి చాలా బాధాకరామని, బాధితులకు పూర్తిగా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీస్ చట్టంతోపాటు సంబంధిత చట్టాలు ప్రకారం కఠినమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. దర్యాప్తు వేగవంతం చేసి నిందితులకు శిక్ష పడేలా పోలీస్ శాఖ సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎస్సీ అట్రాసిటీ కేసులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన వెల్లడించారు. ఇలాంటి పునరువృతం కాకుండా గ్రామస్థాయిలో సామాజిక అవగాహన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసి బాధిత కుటుంబానికి భద్రత, మానసిక ధైర్యం కల్పించాలని సూచించారు. ఎస్సీ కమిషనర్ ఛైర్మన్ వెంట ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ గౌతమ్ రాజు, రామాంజినమ్మ,బాబు, ఆర్డీవో భరత నాయక్, డీఎస్పీ వెంకట్రామయ్య, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాధికా, నాయకులు సంబంధిత అధికారులు ఉన్నారు.

## రెండో తెలుగు లిటరరీ కాంగ్రెస్-2026

9,10ఫిబ్రవరి, 2026న రూమ్ నెంబర్ 133, ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రెండు రోజులపాటు రెండవ తెలుగు లిటరరీ కాంగ్రెస్ జరగబోతోంది. డిజిటల్‌యుగంలో యువరచయితల సాహిత్యసృజన కేంద్రంగా జరగబోతున్న ఈ కాంగ్రెస్‌లో మొత్తం పది సెషన్‌లు ఉంటాయి. ఆర్ట్స్ కళాశాల ముందు బహిరంగ ఆవరణలో కవితా దునియా, కవిత జిందగీ పేర్లతో కవితా పఠనం, గాన/కళా ప్రదర్శనలు జరుగుతాయి. దీంట్లో దాదాపు 40 మంది యువ కవిగాయకులు, జానపద వృత్తికళా ప్రదర్శకులు పాల్గొంటారు. ఈ కాంగ్రెస్‌కు డైరెక్టర్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్,ప్రొ.చింతకింది కాశీం కన్వీనర్‌గా తెలుగు శాఖ అధ్యక్షులు, ఆచార్య సాగి కమలాకర శర్మగారు వ్యవహరిస్తారు.

అధ్యక్షులు
**- ప్రొఫెసర్ చింతకింది కాశీం**
తెలుగు లిటరరీ కాంగ్రెస్

## ముందుకు వెళ్తేనే భవిష్యత్తు

ఇంకా ఎన్నాళ్లు చీకటి జ్ఞాపకాలతో జీవిస్తావు?
ముందుకెళ్లే భవిష్యత్తులో పూలబాటను చూడు
ఇకనైనా చీకటి కోణాన్ని వదిలి నడువు
ఈ వర్తమానపు స్వర్ణమయ దారి కనిపిస్తుంది..

కళ్ల వెనుకకు జారిపోయిన కథలు వద్దు
కళ్ల ముందు కదలాడే కావ్యాన్ని సృష్టించు
మబ్బుల్లో సూర్యుడిలా బయటకు వచ్చి
గతాలను పాతాళంలోకి నెట్టేసి చూడు..

కాలం గొలుసుతో నిన్ను ఎవరూ కట్టలేదు
నీ తనువు రెక్కలను ఎవరూ తొలగించలేదు
చీకటి లోకంలో భ్రమల పండుగ ఉంటుంది
నల్లటి వలయాల్లో చిక్కుకుంటే చరిత్ర ఉండదు..

రాత్రి కళ్లు మూస్తే స్వప్న సుందర దృశ్యం
వాస్తవానికి కిరణాల వెలుగు అదృశ్యం
నింగిలో మెరుపులే నిశ్చలంగా ఉండలేవు
కాలం గొంతులో చీకటి వెలుగులు దాగున్నాయి..
పోయిన కాలాన్ని నిందిస్తూ కూర్చోకు
ముత్యాల కోసం కాలంలో మునిగి తేలుతూ
పచ్చని బతుకు పంటకు సంకేతం ఇస్తూ
ప్రతి శ్వాసలో విశ్వాసం నింపి ప్రయాణించు..

**- కొప్పుల ప్రసాద్**
9885066235

# చరిత్రలో ఆదివాసీ తిరుగుబాట్లు



స్వాతంత్రానికి పూర్వం భారతదేశం అంతటా బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా నిరసనలు, ఉద్యమాలు, తిరుగుబాట్లు జరిగాయి. ఈ తిరుగుబాట్లు ప్రధానంగా అస్తిత్వం కోసం, భూమి కోసం, నీళ్ల కోసం, అడవి కోసం, స్వేచ్ఛ కోసం, స్వయంపాలన కోసం, దేశ స్వతంత్రం కోసం జరిగాయి. ఈ పోరాటాలే స్వాతంత్రోద్యమానికి నాంది పలికాయి. విదేశీ పాలకులకు వ్యతిరేకంగా మొట్టమొదట తిరుగుబాట్లు చేసింది ఆదివాసీలు. వారు బ్రిటిష్ వారి కాలంలో దాదాపు 200 పైగా పోరాటాలు చేశారు. సంతాల్ తిరుగుబాట్లు, ముండా తిరుగుబాట్లు, నాగా తిరుగుబాట్లు, మిజోరా తిరుగుబాట్లు, గోండు తిరుగుబాట్లు, కోయ తిరుగుబాటు, మురియా తిరుగుబాట్లు, కొండరెడ్డి తిరుగుబాట్లు, మన్యం తిరుగుబాట్లు, కోల్ తిరుగుబాట్లు, ఖాసీ తిరుగుబాట్లు మొదలైనవి పేర్కొనదగినవి. వీరు చేసిన పోరాటాలను, అపార త్యాగాలను స్మరించుకోవలసిన ఆవశ్యకత ఉంది.

మధ్య భారత దేశంలో కూడా బ్రిటీష్ పాలనుకు వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజలు అనేక తిరుగుబాట్లు జరిపారు. ఇక్కడి ప్రజలు బ్రిటిష్ వారు రాకముందు నుండే కాకతీయులు, గంగ వంశీయులు, రెడ్డి రాజులు, కలచూరులు, కుతుబ్ షాహిలు, మరాఠీలు మొదలైన వారితో స్వయం పాలన కోసం అలుపెరుగని పోరాటాలు చేశారు. ముఖ్యంగా బస్తర్ ప్రాంతమంతా మరాఠాలకు, బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు జరిగాయి.

ఉద్యమాలకు, పోరాటాలకు ఆయువుపట్టు బస్తర్. బస్తర్ సువిశాలమైన దండకారణ్యం. ఈ దండకారణ్యం సహజ సంపదలకు, ప్రకృతి అందాలకు నిలయం. ఇక్కడ కల్లా కపటం ఎరుగని స్వచ్ఛమైన దుర్వా, పార్జా, గోండు, మురియా గోండు, కోయ, మురియా, రాజ్ మారియా, దండమి, భాత్ర, అబుజ్ మారియా, మహ్రా, ధాకర్, పనరా, సింది, కలార్, గోండు, కోయ, దొర్ల, బతర్ మొదలైన ఆదివాసీ తెగలు ఉన్నాయి. వారు భౌగోళికంగా ఇతర ప్రాంతాలతో సంబంధం లేకుండా ఆదిమానవుడి కాలంనాటి అటవీక జీవన విధానాన్ని కొనస్తున్నారు.

సరిగ్గా 105 ఏళ్ల క్రితం బస్తర్ చరిత్ర గతినే మార్చిన పోరాటం భుంకాల్ పోరాటం. 1910 ఫిబ్రవరి నెలలో బస్తర్ నేల మీద మునుపెన్నడు జరగని తీవ్రమైన గొప్ప చారిత్రాత్మక పోరాటం ఇది. బస్తర ప్రాంతం నుండి బ్రిటీష్ వారిని తరిమికొట్టాలని లక్ష్యంతో సాయుధంగా ప్రతిఘటించిన పోరాటం భుంకాల్ పోరాటం. భూంకాల్ అంటే గొప్ప ఉపద్రవం, విప్లవం అని అర్థం.

బస్తర్ ప్రాంతంలో బ్రిటిష్ వారు ప్రవేశ పెట్టిన నూతన పాఠశాల విధానం, అవినీతి, కొత్త ఫారెస్ట్ చట్టాలు, టేక్ పద్ధతి, బిసాహ పద్ధతి, వెట్టి చాకిరి, మద్యం లీజు మొదలైన వాటితో ప్రజలు విసుగెత్తిపోయారు. ఈ కారణాలు ఆదివాసి ప్రజల మనోభావాల్ని పూర్తిగా దెబ్బతీశాయి. ఇవే భుంకాల్ పోరాటానికి దారితీసాయి. దానితో పాటు 1908 సంవత్సరంలో పార్జాల పై ప్రభుత్వ అధికారులు సృష్టించిన భయానిక కిరాతక చర్యలు ప్రజలను ఊచకోత కోయడం, పోలీసులు లూటీలు చేయడం, స్త్రీల పైన అత్యాచారాలు, మానభంగాలు చేయడం అనేక సంఘటనలు ప్రజలపైన తీవ్ర ప్రభావం చూపాయి. వీటన్నింటిని భరించలేని ప్రజలు భూంకాల్ పోరాటంలో వేలాదిమంది ఆదివాసీలు పాల్గొన్నారు.

భూంకల్ పోరాటానికి నాయకత్వం వహించింది గుండాధూర్. ఇతడు బయటి ప్రపంచంతో సంబంధంలేని నిరక్షరాస్యుడు అయినా గొప్ప పోరాటాన్ని నడిపిన శక్తివంతమైన వీరుడు. ఇతడు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నేతనార్ అనే గ్రామం నుండి పోరాటం మొదలు పెట్టాడు. ఊరూరా తిరుగుతూ, ప్రజల్ని చైతన్య చేస్తూ పదివేల మంది సైనికులను తయారు చేశాడు. ఈ ఉద్యమంలో గుండాధూర్ ప్రజలకు ఎండుమిరపకాయలు, మట్టి గడ్డలు, విల్లంబులు, ఈటెలు, బల్లేలు, మామిడి కొమ్మలు పంపిణీ చేయబడుతున్నాయి వాటిని ధరించి రాబోయే భూకంపంలో పాల్గొనాలని సందేశం ఇచ్చాడు. అలాగే ముఖ్యమైన పట్టణాలమీద, కోటలమీద, ప్రభుత్వ కార్యాల మీద పోలీస్ స్టేషన్ మీద దాడులు చేయాలని పిలుపునిచ్చాడు. వారు బస్తర్ ను విదేశీ దాస్య శృంఖలాల నుండి విముక్తి చేయాలని ప్రతిజ్ఞ పూనారు.

బస్తర్ ప్రాంతాన్ని రుద్ర ప్రతాప్ దేవ్ అనే రాజు 84 పరగణాలు కింద పరిపాలన సాగించాడు. ఇతడు 1878లో బ్రిటిష్ ప్రభుత్వం రిజర్వ్ ఫారెస్ట్ చట్టాన్ని అమలులోకి తెచ్చాడు. దీనితో బస్తర్ అడవుల్లో 66% భూములపైన ఆదివాసులు హక్కులు కోల్పోయారు. రిజర్వు ఫారెస్ట్ గా ప్రకటించిన ప్రదేశాల్లో పుల్లలు తీసుకురావలన్న, పశువులు మేపాలన్న ప్రభుత్వం అనుమతి తీసుకోవాలి. ఇలాంటి విషపరిస్థితుల్లో బ్రిటిష్ వారిపై మొదట పార్జాలు తిరుగుబాటు చేశారు. పార్జాల నుండి ప్రారంభమైన భుంకాల్ పోరాట జ్వాలలు బస్తర్ భౌగోళిక ప్రాంతాన్ని విస్తరించింది. ఈ పోరాటానికి దక్షిణ ప్రాంతంలో ఉన్న పార్జాల శక్తి కీలక పాత్ర పోషిస్తే, ఉత్తర ప్రాంతాన ఉన్న మురియాలు శక్తివంతమైన సైన్యంగా మారారు.

ఈ ఉద్యమంలో 46 పరగణాల ప్రజలు చురుకుగా పాల్గొన్నారు. మిగిలిన పరగణాల ప్రజలు పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ ఉద్యమం ఇంద్రావతి నది నుండి గోదావరి నది మధ్యలో ఉన్న బస్తరు ప్రాంతం వరకు, జగదల్పూర్ నుండి కొంటా వరకు విప్లవ కెరటం మొత్తం ప్రాంతాన్నంతా కబలించింది. ఈ పోరాటంలో సరిహద్దులో ఉన్న జయపూర్, హైదరాబాద్‌స్టేట్, అహిరీ ప్రాంతాలు కూడా పాలుపంచుకున్నాయి. 910 ఫిబ్రవరి 6 న ప్రారంభమైన భూంకాల పోరాటం ఈ ప్రాంతాన్నంత భూకంప కేంద్రంగా చేసింది. మార్చి 29 వరకు తిరుగుబాటులతో అట్టుడికి పోయింది బస్తర్ ప్రాంతం. విప్లవకారులు కొద్దిరోజుల పాటు పూర్తి స్వేచ్ఛ అనుభవించారు. బస్తర్ ప్రాంతాన్ని అంతా మకుటం లేని మహారాజులుగా ఏలారు.

ఈ పోరాటంలో గుండాధర్ తో పాటు ప్రచ్ఛన్న నాయకులు కలీంద్రసింగ్, రాణి సువర్ణ కుమారి, బీర్ సింగ్, లాల్ సాహెబ్, బుచ్చ ప్రసాద్ పండిట్ మొదలైన వారు క్రియాశీలక పాత్ర పోషించారు. కలింద్రసింగ్ బ్రిటిష్ పోలీస్ కదలికలను బట్టి యుద్ధ ప్రణాళికలను రచించేవారు. వీరు ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి ఉద్యమాన్ని వెనుక నుండి నడిపించారు. ఈ పోరాటంలో గుండాదూర్ సహచరులు డిబ్రిదూర్, కొరియా మరి, జక్రాపెద్ద, రోడా పేడా, హిర్మా పేడా, అయితు మహ్రా, సుకూ మొదలైన వారు వీరోచితంగా పోరాడి జాతి కోసం ప్రాణాలు అర్పించారు. ఈ పోరాటంలో పది వేలు మంది వీరమరణం పొందారు.

ఫిబ్రవరి 6 బస్తర్ ఆదివాసీల విప్లవం విస్ఫోటనం చెందిన రోజు. అది సంపూర్ణ విప్లవం. అదే రోజు రాత్రి 10 గంటలకు దివాన్ ను పట్టుకోవాలని పథకం వేయగా అతను తప్పించుకొని బస్తర్ విడిసి పారిపోతాడు. విప్లవకారులు ప్రభుత్వ కార్యాలయాల పైన, గోదాముల పైన, మార్కెట్ పైన, భూస్వాముల ఇండ్ల పైన మెరుపు దాడులు చేశారు.

ఫిబ్రవరి 7 నాడు జరిగిన విప్లవకారుల సమావేశంలో గుండాధర్ కీలక పాత్ర వహించి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవకారులు పురాతనమైన గిడం పట్నంను, కుత్రూ పట్టణమును దంతేవాడలో ముఖ్యపట్నాలను స్వాధీనం చేసుకున్నారు.

దండకారణ్యంలో భూకంపం లాంటి తిరుగుబాటు వచ్చిందని తక్షణమే సాయం అవసరం అంటూ బ్రిటిష్ ప్రభుత్వానికి అప్పటి మహారాజు రుద్ర ప్రతాప్ దేవ్ టెలిగ్రామ్ పంపాడు. ఈ విప్లవాన్ని వెంటనే అణచివేయమని కెప్టెన్ గేయర్‌కు బ్రిటిష్ ప్రభుత్వం అప్పగించింది. గేయర్ బెంగాల్, జైపూర్ ప్రాంతాల నుంచి అదనపు బలగాలను రప్పించాడు. వారి ఆధునిక ఆయుధాల ముందు సాంప్రదాయ ఆయుధాలతో పోరాడే విప్లవకారులు నిలవలేకపోయారు. దృఢమైన రాజకీయ నిర్మాణం లేకపోవనందువల్ల, బలమైన రక్షణ స్థావరాలు ఏర్పాటు చేసుకోలేకపోయినందువల్ల భుంకాల్ పోరాటాన్ని బ్రిటిష్ సైన్యం అణచివేచింది.

గుండాధర్ ఆదిమ సంతకు చెందిన వాడు. భారత్ స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదిం చుకున్న మహర్షి. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గుండదూర్ చేసిన పోరాటాలు ఇప్పటికి బస్తర్ ప్రజలను ఉత్తేజం చేస్తూనే ఉన్నాయి. ఆయనకు మరణం లేదు. ఇంకా ప్రజల హృదయాల్లో జీవిస్తూనే ఉన్నాడు. ఇప్పటికీ భుంకాల్ గీతం పేరుతో విప్లవ గీతం బస్తర్ అడవుల్లో ప్రతిధ్వనిస్తూ ఉంటుంది.

**- డాక్టర్ అరుణ్ కుమార్ అరెం**
9676530496



# తెలంగాణపై కేంద్రం సవతి ప్రేమ...?



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తయ్యాయి. ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన సందర్భంలో ఈ ప్రాంత ప్రజలు కలలుగన్న అభివృద్ధి, ఆశించిన ఆర్థిక న్యాయం, కోరుకున్న మౌలిక వసతుల విస్తరణ, కేంద్ర ప్రభుత్వంతో సమాన భాగస్వామ్యం ఇవన్నీ ఈ పదేళ్ల ప్రయాణంలో నిజంగా ఎంతవరకు నెరవేరాయి అన్న ప్రశ్న ప్రతి బడ్జెట్ సమయంలో మళ్లీ మళ్లీ ముందుకొస్తోంది. ముఖ్యంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రతిసారి తెలంగాణ ప్రజల మనసుల్లో ఉప్పొంగే ఆశలు, బడ్జెట్ ప్రసంగం పూర్తయ్యేసరికి నిరాశగా మారిపోయింది. ఈసారి కూడా అదే జరిగింది. ఆదివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను గమనిస్తే, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి పదేళ్లు దాటినా తెలంగాణకు దక్కిందేమిటన్న ప్రశ్న మరింత బలపడుతున్నది.

పదేళ్లు గడిచినా తెలంగాణకు రావాల్సిన అనేక కీలక ప్రాజెక్టులు, మౌలిక వసతులు, విద్యా సంస్థలు, పరిశ్రమలు ఇంకా ఫైళ్లలోనే నలుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వివిధ దశల్లో కేంద్రానికి సమర్పించిన ప్రతిపాదనల సంఖ్యను చూస్తే, తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం నుంచి ఆశించిన సహకారం ఎంత కీలకమో అర్థమవుతుంది. దాదాపు 12 విభాగాలకు సంబంధించిన 47 అంశాలు ఇప్పటికీ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఇవేవీ కొత్తగా అడిగినవి కావు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా, తర్వాతి కాలంలో రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రతిపాదనలే ఇవి. హైదరాబాద్ నగరాన్ని కేంద్రంగా చేసుకొని ప్రతిపాదించిన రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు తెలంగాణ భవిష్యత్ అభివృద్ధికి కీలకమైనది. సుమారు 350 కిలోమీటర్ల పొడవునా చేపట్టాల్సిన ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రూ.34 వేల కోట్లకు పైగా ఆర్థిక సహాయం కోరబడింది. అలాగే ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌ను కలుపుతూ ప్రతిపాదించిన రేడియల్ రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టులకు సుమారు రూ.45 వేల కోట్లు అవసరమవుతుందని అంచనా. ఈ ప్రతిపాదనలు ఏళ్లుగా కేంద్రం వద్ద ఉన్నాయి. కానీ బడ్జెట్లో వీటిపై స్పష్టమైన ప్రకటన లేదు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు రూ.44 వేల కోట్లకు పైగా కేంద్ర సహాయం కోరినా, ఆ ప్రతిపాదన కూడా పెండింగ్‌లోనే ఉంది. ఇవి కేవలం హైదరాబాద్‌కే పరిమితమైన అభివృద్ధి ప్రాజెక్టులు కాదు. వరంగల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, హైదరాబాద్ సమగ్ర మురుగు నీటి మాస్టర్ ప్లాన్, మూసీ నది పునరుజ్జీవనానికి సంబంధించిన లింక్ ప్రాజెక్టులు, డ్రై పోర్ట్-గ్రీన్ ఫీల్ ఎక్స్‌ప్రెస్ హైవే వంటి ప్రతిపాదనలు రాష్ట్రవ్యాప్తంగా జీవన ప్రమాణాలు మెరుగుపడేలా రూపొందించినవి. అదేవిధంగా ఆదిలాబాద్, కొత్తగూడెం, వంటి ప్రాంతాల్లో విమానాశ్రయాల అభివృద్ధి, వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్టు పూర్తి స్థాయి కార్యకలాపాలు, కొత్త రైల్వే లైన్లు వంటి అంశాలు తెలంగాణలో ప్రాంతీయ అసమానతలను తగ్గించేందుకు ఎంతో కీలకం. కానీ ఇవన్నీ కేంద్రం నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఈసారి బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌కు సంబంధించిన హామీలపై కనీస ప్రస్తావన కూడా లేకపోవడం తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని మరోసారి బహిర్గతం చేసింది. కేంద్ర బడ్జెట్ మొత్తం ధోరణిని గమనిస్తే, ఇది రాష్ట్రాలకు, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు అనుకూలంగా లేదన్న విమర్శలు బలపడుతున్నాయి. ఆదాయ పన్నులు, జీఎస్టీ ద్వారా వచ్చే ఆదాయాలు తగ్గుతున్నప్పటికీ, కార్పొరేట్ రంగానికి, సంపన్న వర్గాలకు ఇచ్చే పన్ను రాయితీల విషయంలో కేంద్రం వెనకడుగు వేయడం లేదు.గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో కోతలు పడుతున్నాయి. లింగసమానత్వం కోసం కేటాయించే బడ్జెట్లో కూడా వేల కోట్ల రూపాయల కోత విధించ బడింది.

ఈ కోతల ప్రభావం నేరుగా రాష్ట్రాలపై పడుతోంది. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రాష్ట్రాలకు వచ్చే నిధులు తగ్గిపోతున్నాయి. జీఎస్టీ పరిహారం, ఆర్థిక సంఘం నిధులు, ఇతర బదలాయింపుల్లో కోతల వల్ల రాష్ట్రాల ఆర్థిక సామర్థ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. తెలంగాణ లాంటి రాష్ట్రాలు తమ ప్రజల అవసరాలను తీర్చుకోవాలంటే కేంద్రంపై మరింతగా ఆధారపడాల్సి వస్తోంది. కానీ అదే సమయంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తగ్గిపోవడం రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉంది.

ఇలాంటి పరిస్థితుల్లో ఈసారి తెలంగాణ ప్రజలు బడ్జెట్‌పై ఎక్కువ ఆశలు పెట్టుకోవడానికి ఒక ప్రధాన కారణం ఉంది. కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు కీలక నేతలు. ఒకరు కేంద్ర క్యాబినెట్ మంత్రి, మరొకరు కేంద్ర సహాయ మంత్రి. రాష్ట్రం నుంచి ఇంత బలమైన ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ, తెలంగాణకు బడ్జెట్లో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ ప్రయోజనం లేకపోవడం రాజకీయంగా తీవ్రమైన చర్చకు దారి తీస్తోంది. పక్క రాష్ట్రాలకు వేల కోట్ల రూపాయల నిధులు, ప్రత్యేక ప్యాకేజీలు వస్తుంటే, తెలంగాణ మాత్రం సాధారణ పథకాలకే పరిమితమవడం రాష్ట్ర ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమేనా? లేక రాష్ట్ర నాయకత్వం కూడా తన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించలేకపోయిందా? ఈ ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన సమయం వచ్చింది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చే విషయంలో రాజకీయ భేదాలను పక్కనపెట్టి, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజలు ఇంతకాలం సహనంతో ఎదురుచూశారు. కానీ ఆ నిరీక్షణకు కూడా ఒక హద్దు ఉంటుంది. కేంద్రం నుంచి హక్కుగా రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు దక్కకపోతే, ఇది కేవలం రాజకీయ అంశంగా కాకుండా ప్రజల ఉద్యమంగా మారే అవకాశం ఉంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, జీహెచ్ఎంసి ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రజలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని గమనిస్తారు. ఓట్లు అడిగే సమయంలో అభివృద్ధి, నిధులు, హామీల అమలు అనే ప్రశ్నలు తప్పకుండా ముందుకొస్తాయి.

ఇప్పటికైనా కేంద్రం తెలంగాణను ఒక సాధారణ రాష్ట్రంగా కాకుండా, ప్రత్యేక చారిత్రక నేపథ్యం కలిగిన రాష్ట్రంగా చూడాలి. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం కేంద్రానికి ఉన్న రాజ్యాంగబద్ధమైన బాధ్యత. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా రాజకీయాలకు అతీతంగా, నిరంతరంగా, దృఢంగా తెలంగాణ ప్రయోజనాలను కేంద్రం ముందు నిలబెట్టాలి. తెలంగాణ అభివృద్ధి కోసం పోరాటం కేవలం ప్రభుత్వాల మధ్య లేఖల వరకే పరిమితం కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.

ఈ బడ్జెట్ మరోసారి ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పింది. తెలంగాణకు న్యాయం జరగాలంటే, ఆశలతో కాదు, ఒత్తిడితోనే సాధ్యం. హామీలతో కాదు, అమలుతోనే విశ్వాసం ఏర్పడుతుంది. పదేళ్ల తర్వాత కూడా అదే ప్రశ్న మిగిలితే, అది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా కేంద్రం, తెలంగాణకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రజలు ఆశిస్తున్నారు. ఆ ఆశ నెరవేరుతుందా? లేక మరో బడ్జెట్ వరకు అదే నిరాశ మిగిలిపోతుందా? అన్నది కాలమే తేల్చాలి.

**- మన్నారం నాగరాజు**

## మున్సిపోల్స్‌లో బీఆర్ఎస్ దూకుడు

ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న వేళ అన్ని పార్టీలు ప్రచారంలో నువ్వా నేనా అన్నట్లు జోరు మీద గడప గడప తిరుగుతున్నారు ప్రజల ఆధారణ మాత్రం బీఆర్ఎస్‌కే ఉందని సర్వేలు తెలుపుతున్నాయి. గత ఏడాది, ప్రస్తుతం ప్రవేశ పెట్టిన పార్లమెంట్ బడ్జెట్‌లో తెలంగాణకు తెచ్చిన నిధులు మాత్రం గుండుసున్న, ఏనాడు తెలంగాణ రావాల్సిన నిధులపై నీటి వాటాలపై సమావేశాలలో మాట్లాడింది లేదు కానీ కేంద్ర మంత్రులు, ఎంపీలు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ ప్రగల్భాలు పలుకుచున్నారు. గత పదేళ్లలో మున్సిపాలిటీల అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ పెద్ద పీట వేసింది. మున్సిపాలిటీలను వేల కోట్లతో అభివృద్ధి చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములు గడిచిపోయిన తట్ట మట్టి తీసింది లేదు. ఇప్పుడు జరిగే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ బీజేపీకి డిపాజిట్ గల్లంతు అయితే అభివృద్ధి పైన దృష్టి సారిస్తాయి. కేంద్రం నుండి రాష్ట్రం నుండి రావలసిన నిధులు కేంద్రీయ విద్యాలయాలు వంటివి వచ్చే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఫలితాలు వన్‌సైడ్ వస్తే ఎన్నికైన ప్రజా ప్రతినిధులు తమ గళంతో కాంగ్రెస్ బీజేపీతో కొట్లాడి మున్సిపాల్టీలను అభివృద్ధి చేస్తారు. మూడేండ్ల తర్వాత వచ్చే సాధరణ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనంతో అధికారంలోకి వస్తుంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే నిత్యము ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్ట, నష్టాలలో అండగా ఉంటూ ధైర్యము నింపేవారు కావునా ఏ ఇంటికి వెళ్లిన ఓటర్లు నీరా జనాలు పలుకుచున్నారు. రోజురోజుకు ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో కాంగ్రెస్, బీజేపీ భయపడుతూ సాధ్యపడని హామీలు ఇచ్చి నోటుతో ఓటు కొనాలి అని చూస్తున్నారు. జనాలు మాత్రం విద్యా వంతులు, మేధావులు అభివృద్ధి, సంక్షేమంపై అవగాహన ఉన్నారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధికి ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినా విధ్వంసాన్ని భేరిజు వేసుకుంటారని ఆశిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, నాలుగు వందల ఇరవై హామీలు అమలు కాలేదని ఇంటికి ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నారు. బీజేపీ నాయకులు అయితే పేరు గొప్ప ఊరు దిబ్బా అన్నట్లు ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉన్న రాష్ట్రానికి మాత్రం ఒక్క రూపాయి తెచ్చింది లేదు. ప్రజలు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచికి అభివృద్ధికి ఓటు వేస్తారని కోరుకుంటూ బీఆర్ఎస్ పార్టీ అఖండ మెజార్టీతో విజయ ఢంకా మోగిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మున్సిపల్ ఎన్నికలలో ఏలాగైనా గెలవాలని కాంగ్రెస్ పార్టీ అధికారం అడ్డుపెట్టుకొని ముందుకు పోతున్న కాంగ్రెస్‌కు మాత్రం బూతు స్థాయిలో ఓటు బ్యాంక్ మందగిస్తుందనే చెప్పాలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్ర నాయకులు తెలంగాణకు వచ్చి అనేక హామీలు, గ్యారంటీలు, డిక్లరేషన్‌లతో ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టు కొని ఇప్పుడు ముఖం చాటుతున్నారు. తెలంగాణలో సంబడ జాతులకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుంది. కాంగ్రెస్, బీజేపీకి బాస్ లు ఢిల్లీలో ఉంటారు బీఆర్ఎస్‌కు మాత్రం తెలంగాణ ప్రజలే బాస్‌లు కాబట్టి బీఆర్ఎస్ పార్టీ ఉన్నంత కాలం తెలంగాణ మేలు కోసమే పని చేస్తుంది. అదే నమ్మకం ప్రజలకు కూడా ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గులాబీ జెండా ఎగురుతుందని ఆశిస్తున్నాము.

**- మిద్దె సురేష్**
బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు
9701209355

# వైభవంగా శ్రీశైల బ్రహ్మోత్సవాలు

తెలుగు నేలపై కొలువైన దివ్యక్షేత్రం శ్రీశైలం. జ్యోతిర్లింగం, శక్తి పీఠం ఒకే గిరి శృంగం మీద వెలసిన పరమ పవిత్ర స్థలంగా భాసిల్లుతున్న క్షేత్రం. పన్నెండు జ్యోతిర్లింగాలలో రెండవది, శ్రీభ్రమరాంబా దేవికి నెలవైన శక్తిపీఠం. శైవక్షేత్రాల్లో తలమానికం. మల్లికార్జున మహాలింగ చక్రవర్తి కొలువై ఉండి, సకల లోకారాధ్యంగా, త్రైలోక్య పూజితంగా విరాజిల్లు తున్నది. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ వేదఘోషను ప్రతిధ్వనింప చేస్తూ, పాతాళగంగ నామాంకిత అయిన కృష్ణవేణీనది ఈ ప్రదేశంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్నది. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసాల్లోనూ శ్రీశైల వైభవం వర్ణించ బడింది. కృతయుగంలో హిరణ్యకశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడు. పురాణాల ప్రకారం సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు భక్తితో స్థాపించిన సద్యోజాత లింగం, పంచపాండవ లింగాలు పూజార్హత కలిగి అలరారుతున్నాయి. సంస్క ృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్రాన్ని గురించిన వర్ణనలున్నాయి. పలు భాషల కవులు క్షేత్ర ప్రాధాన్యతను అభివర్ణించారు. స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆది శంకరులు కొంత కాలం ఇక్కడ తపస్సు చేసి, శివానంద లహరిని రచించి, మల్లి కార్జునుడికి సమర్పించి, భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి ఇక్కడి మఠాలలో ఉన్న సాధకులు, యోగుల వసతి కోసం క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు ఎన్నో దానాలను గావించి నట్లు శిలాశాసనాలు, చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్లవులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా సమేతులైన మల్లికార్జునుణ్ణి దర్శించి భక్తుల సౌకర్యాలకు ఎన్నో ఏర్పాట్లు, అశేష వస్తుసంపదలు సమర్పించారు.

శ్రీశైలంలో పంచ మఠాలు ప్రాచీన మైనవి. మొదటిదైన ఘంటామఠం - శ్రీశైల ఆలయానికి వాయువ్య దిశగా ఉంది. శివ సాధకుడైన ఘంటాకర్ణ సిద్దేశ్వరుడు తన శిష్యులతో కలిసి దీనిని ఏర్పాటు చేశారు. రెండోదైన విభూతి మఠం, శ్రీకృష్ణ దేవరాయల కాలపు వీరశైవుడైన శాంతి మల్లయ్య అనే వ్యక్తి పేరు మీదుగా ఏర్పడినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. మూడోదైన రుద్రాక్ష మఠాన్ని మల్లి శంకరస్వామి అనే భక్తుడు నిర్మించాడని తెలుస్తోం ది. ఇక్కడికి వచ్చే భక్తులకు అతడు రుద్రాక్షలను పంచిపెడు తుండేవాడని స్థానికులు చెబుతుంటారు. నాలుగోదైన సారంగ మఠాన్ని సారంగేశ్వరముని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. దీనికి సంబంధించిన లిఖిత ఆధారంగా క్రీ.శ.1585 నాటి శాసనం మఠంలో లభ్యమైంది. అయిదోదైన నంది మఠంలో నందికేశ్వరుడు అనే యోగి సుదీర్ఘకాలం జీవించాడు. ఇది ఘంటా మఠానికి వైపు ఉండేది. ఇవే కాకుండా శ్రీశైలంలో పలు మఠాలు ఉండేవి. వాటిలో వీరశైవ సిద్ధాంత భిక్షావృత్తి మఠం ప్రసిద్ధమైంది. క్రీ.శ. 1518లో దీనిని సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్యలు ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. దీనికి చాలాకాలం ముందే 3వ కుళోత్తుంగ చోళుడు ఒక మఠాన్ని క్రీ.శ. 1178-1216 మధ్య కాలంలో ఏర్పాటు చేసినట్టుగా చరిత్ర చెబుతోంది. వటసిద్ధి మఠం, చంద్రమఠం, కమరీ మఠం అనే మఠాలు భక్తులకు అన్నవసతి ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. ఇంకా అనేక మఠాలు పదహారో శతాబ్దికి పూర్వం నుంచే ఇక్కడ ఉన్నాయి.

ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీశైల క్షేత్రంలో ఫిబ్రవరి 8తేదీ నుండి నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా 8న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీశైలం క్షేత్ర మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు అందజేస్తారు. 15వ తేదీన మహా శివరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు. ప్రభోత్సవం, నంది వాహన సేవ. లింగోద్భవ కాలంలో మహారుద్రాభిషేకం, కళ్యాణోత్సవం నిర్వహించ నున్నారు. ఈ ఉత్సవాల్లో స్వామి వారు వివిధ వాహనాలను అధిరోహించి, తిరు వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అనుగ్రహం కలిగిస్తారు. ప్రత్యేకించి మహాశివరాత్రి నాడు స్వామి వారికి ప్రభోత్సవం, నందివాహన సేవలతో పాటు అనేక విశేష కార్యక్రమాలను నిర్వహిస్తారు. భక్తుల రద్దీ కారణంగా స్వామి వారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఉంటుంది. జ్యోతిర్ముడి కలిగిన శివ స్వాములకు మాత్రమే నిర్దిష్ట వేళల్లో ఉచిత స్పర్శ దర్శనానికి అవకాశం ఉంటుంది.



ఫిబ్రవరి 8తేదీ నుండి 18 వరకు
**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595495

# మనం పత్రిక పేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

- మనం పత్రికకు పశ్చిమగోదావరి జిల్లా పోలవరం మండలంలో విలేకరిగా ఎవరూ లేరు
- పోలవరం మండలంలో డమ్మీ విలేకర్ల మోసాలపై చట్టపరమైన హెచ్చరిక




**పోలవరం, ఫిబ్రవరి 7 మనం ప్రతినిధిః** పశ్చిమగోదావరి జిల్లా పోలవరం మండలంలో మనం పత్రికకు అధికారికంగా నియమితులైన విలేకర్లు ఎవరూ లేని పరిస్థితిని ఆసరాగా చేసుకుని, కొందరు వ్యక్తులు తమను మనం పత్రిక విలేకరులమని చెప్పుకుంటూ ఇసుక ర్యాంపులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్స్ బ్లాక్మెల్ చేస్తూ డబ్బులు వసూలు చేసే అక్రమ దందాలకు పాల్పడుతున్నట్లు మనం యాజమాన్యానికి సమాచారం అందుతోంది.ఈ క్రమంలో ప్రజలను, వ్యాపారస్తులను, ప్రభుత్వ కార్యాలయాలను మోసం చేస్తూ మనం పత్రిక పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత వర్గాలు స్పష్టం చేశాయి. పత్రిక అధికార అనుమతి లేకుండా, గుర్తింపు కార్డు, నియామక ఉత్తర్వులు లేకుండా విలేకరులమని చెప్పుకోవడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై భారతీయ శిక్షా సంహిత ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు ఎవరు అయినా తమను విలేకరులమని చెప్పుకుని డబ్బులు అడిగినట్లయితే 9676843716 నంబర్ ద్వారా ఫోన్లో సంప్రదించి సమాచారం అందించాలని మనం యాజమాన్యం తెలియజేశారు.అలాగే వారి గుర్తింపు పత్రాలు పరిశీలించాలి, అనుమానం వచ్చిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పత్రిక పేరుతో జరుగుతున్న ఈ తరహా మోసాలకు ఎటువంటి సంబంధం లేదని, ప్రజలు మోసపోవద్దని పత్రిక యాజమాన్యం స్పష్టం చేసింది.

# ఓపిఎస్ పునరుద్ధరణ చేయాలి

- మంత్రి నిమ్మలను కోరిన ఉద్యోగుల సంఘం
- పరిష్కార దిశగా పనిచేస్తానని హామీ



**పాలకొల్లు, ఫిబ్రవరి 7,మనం ప్రతినిధి ః**ఉద్యోగుల సంఘం జిల్లా ప్రతినిధి బృందం రానున్న బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పాలకొల్లు క్యాంప్ కార్యాలయంలో జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేసింది. ఉద్యోగుల పెండింగ్ బకాయిలు, ఐర్ , వేతన సవరణ కమిషన్ ఏర్పాటు, సీపీఎస్ రద్దు - ఒపీఎస్ పునరుద్ధరణ వంటి ముఖ్య అంశాలను ఈ బడ్జెట్లో పరిష్కరించాలని కోరా రు .మంత్రి నిమ్మల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై మోహనరావు, జిల్లా అసోసియట్ ప్రెసిడెంట్ ఉమర్ అలీషా, జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, రాహుల్, జిల్లా విమెన్స్ వింగ్ జనరల్ సెక్రటరీ రాజ్యలక్ష్మి, పాలకొల్లు తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ సునీల్, వైస్ ప్రెసిడెంట్ నారాయణ రాజు, జనరల్ సెక్రటరీ బి రామకృష్ణ, నరేంద్ర పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ను కలిసిన కొల్లు



**నరసాపురం, ఫిబ్రవరి 7 (మనం న్యూస్)ః** రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించి మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు కోరారు. శనివారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ ను కొల్లు పెద్దిరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారంపై సుదీర్ఘంగా చర్చించారు. మత్స్యకార వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం నుండి అందాల్సిన సహకారంపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు కొల్లు పెద్దిరాజు తెలిపారు.

# రైతులు, కార్మిక సంఘాల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



**భీమవరం, ఫిబ్రవరి 7 (మనం న్యూస్)ః** దేశ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న రైతులు కార్మికుల పొట్ట కొడుతున్న కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు దోచి పెడుతోందని పలువురు ప్రజా సఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. భీమవరం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఈనెల12 న జరగనున్న కార్మిక, రైతు సంఘాల అఖిల భారత సమ్మె పోస్టరును శనివారం వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు, కౌలురైతు సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు బి.వాసుదేవరావు, జె.సత్యనారాయణ, ఎ.హరేరాం, ఎం.రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో కోట్లాది మంది గ్రామీణ ప్రజలకు పట్టెడన్నం పెడుతున్న ఉపాధి హామీ పథకం విధి విధానాలను కేంద్ర ప్రభుత్వం మార్చేసి దెబ్బతీయడం దారుణమన్నారు. 2005 ఉపాధిహామీ చట్టాన్ని దెబ్బతీసి కార్మిక చట్టాలను రద్దు చేసి గతంలో రైతాంగానికి ఇచ్చిన హామీలు పంటలకు మద్దత్తు ధర కల్పించకపోడం, కొత్త విత్తనచట్టం.తెచ్చి రైతులను మోసం చేయడం వంటి విషయాలతో పాటు ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ప్రజలపై అధిక ధరల బారాలు వేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రజలంతా వ్యతిరేకించాలని కోరారు. ఈనెల 12 న సమ్మె సందర్భంగా మండల కేద్రాల్లో జరిగే నిరసన ప్రదర్శనల్లో ఉపాధి కూలీలు, రైతులు, కౌలురైతులు, కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

# విలువ జోడింపు ఉత్పత్తులపై రైస్ మిల్లర్లు దృష్టి సారించాలి

- పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి
- బియ్యం మిల్లింగ్లో వచ్చే ఉప ఉత్పత్తుల సక్రమ వినియోగంతో ఆర్థిక వృద్ధి
- వినూత్న ఆలోచనతోనే వ్యాపార విస్తరణ
- పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ఉద్యోగ కల్పన



**భీమవరం ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** రైస్ మిల్లింగ్లో లభించే ఉప ఉత్పత్తులను సమర్థవంతంగా వినియోగిస్తే లాభాలు పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి కూడా సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రైస్ మిల్లర్లు సంప్రదాయ మిల్లింగ్కు పరిమితం కాకుండా విలువ జోడింపు ఉత్పత్తులపై దృష్టి సారించాలని ఆమె సూచించారు. కాళ్ల మండలం పెద్దఅమీరంలోని నిర్మలాదేవి ఫంక్షన్ హాల్లో జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా పౌర సరఫరాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైస్ మిల్లుల వైవిధ్యీకరణ, విలువ జోడింపు అవకాశాలపై నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో రైస్ మిల్లింగ్కు మంచి గుర్తింపు పొందినప్పటికీ, అనుబంధ పరిశ్రమల లేమి వల్ల ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదన్నారు. మిల్లులు సంవత్సరంలో కొన్ని నెలలే పనిచేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, వినూత్న ఉత్పత్తుల వైపు మిల్లర్లు ముందడుగు వేయాలన్నారు. జిల్లా యంత్రాంగం రైస్ మిల్లర్లకు అవసరమైన సహకారం అందిస్తుందని, సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్లో హెల్ప్డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధిపై అవగాహన కోసం తరచూ వర్క్షాపులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైస్ బ్రాన్ ద్వారా ఆయిల్, పశువుల ఆహారం, సబ్బులు, కాస్మెటిక్స్, నూకతో పిండి, స్నాక్స్, పాపడ్స్, బీర్, ఆల్కహాల్ తయారీకి ముడి పదార్థంగా వినియోగించవచ్చని తెలిపారు. అలాగే బియ్యం తొక్క ద్వారా బయోమాస్ ఎనర్జీ, సిలికా, వరి గడ్డి ద్వారా బయోగ్యాస్, పేపర్ ఉత్పత్తులు తయారు చేయవచ్చన్నారు. రైస్ బ్రాన్ ఆయిల్కు అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లాలో సిలికా క్లస్టర్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 207 రైస్ మిల్లులు ఉన్నాయని, వాటిని క్లస్టర్లుగా ఏర్పాటు చేసి బై-ప్రొడక్ట్ ఆధారిత యూనిట్లు నెలకొల్పితే జిల్లా జిడిపి పెరుగుతుందన్నారు. రైస్ మిల్లర్లు నూతన సాంకేతికతను స్వీకరించి పారిశ్రామిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సూరిబాబు, ఎన్ ఆర్ డి ఎన్ ఆర్ డి సి ప్రతినిధి శాంతన్, క్లస్టర్ కన్సల్టెంట్ ఫణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ ఎం.డి ఇబ్రహీం, డీఎస్ఓ ఎన్ సరోజ, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద్, విశాఖపట్నం ఎన్ఆర్డిసి జూనియర్ సైంటిఫిక్ మేనేజర్ జి.శంతను కుమార్, క్లస్టర్ కన్సల్టెంట్ ఫణి, లలిత ఇండస్ట్రీస్ శ్రీనివాస్, ఈస్ట్ గోదావరి ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏఎస్ఓ రవిశంకర్, రైస్ మిల్లుల యజమానులు, ఎం ఆర్ ఎం ఎస్ ఎం ఈ ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విష్ణు రాజుకు ఎమ్మెల్యే నాయకర్ పరామర్శ



**నరసాపురం, ఫిబ్రవరి 7 (మనం న్యూస్)ః** భీమవరం శ్రీ విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి. విష్ణురాజు పితృమూర్తి డాక్టర్ కె.ఎస్.ఎన్ రాజు ఇటీవల దివంగతులయ్యారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హైదరాబాద్ లోని విష్ణురాజు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కె.ఎస్.ఎన్ రాజు చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. విష్ణు రాజు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రధానోపాధ్యాయులతో 65 మంది విద్యాంజలి శిక్షణ విజయవంతం



**కుక్కునూరు, ఫిబ్రవరి 7 ( మనం న్యూస్ )ః** కుకునూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం విద్యాంజలి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని కోర్స్ డైరెక్టర్ మరియు మండల విద్యాశాఖ-2 అధికారి టీ. గిరి భగవన్ దాస్ తెలిపారు. కుకునూరు ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల నుండి మొత్తం 65 మంది ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 కె. ధనలక్ష్మి మాట్లాడుతూ, పాఠశాల-సమాజ సమన్వయాన్ని పెంపొందించడమే విద్యాంజలి కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యాంజలి యాప్ ద్వారా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజంలోని వ్యక్తులు వాలంటీర్లుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన వాలంటీర్లు అవసరం ఉన్న పాఠశాలల్లో తమ ఆసక్తికి అనుగుణంగా విద్యాబోధన చేయవచ్చని వివరించారు. అలాగే పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలను దాతలు ఏర్పాటు చేయవచ్చని, విద్యాంజలిలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన ఉపకరణాలు అందించడంతో పాటు సహాయ సహకారాలు అందించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ఇప్పటికే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్గా వి. నాగేశ్వర రావు, చీరవల్లి విద్యా కమిటీ చైర్మన్ లావణ్య, క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి. సూర్యారావు, కే. సాంబశివ రావు పాల్గొన్నారు. అలాగే మండలంలోని 65 పాఠశాలల ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొన్నార

# ఘనంగా పాలకొల్లు మాంటిస్సోరెల్లో ఫేర్వెల్ డే




**పాలకొల్లు, ఫిబ్రవరి 7,మనం ప్రతినిధి :** పాలకొల్లు మాంటిసోరి స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థుల్లో సీనియర్ సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు అత్యంత ఉత్సాహభరిత వాతావరణ మధ్య ఫేర్వెల్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భీమవరం అన్ అకాడమీ ప్రిన్సిపాల్ ఎస్ సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు సుమారు ఆరు ఏడు సంవత్సరాలు పాటు టెన్త్ నుంచి ఇంజనీరింగ్ వరకు లేదా మరేదన్న డిగ్రీ కంప్లీట్ అయ్యేవరకు ఎంత కష్టపడి చదువు పూర్తి చేస్తారో దాని మీదే ఆ వ్యక్తి తాలూకా 60, 70 సంవత్సరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు అందరూ కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తమ విద్యని కొనసాగించాలని అన్నారు. ఉన్నతమైనటువంటి లక్ష్యాలు ఏర్పరచుకుని, లక్ష్యాల సాధన కోసం ఇష్టపూర్వకంగా పనిచేస్తూ ముందుకు సాగినప్పుడు జీవితాంతం సంతోషకరంగా జీవన ప్రయాణం కొనసాగుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ అక్కడికి మీరు డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ డైరెక్టర్ చిలుకూరి కుమార్ ప్రిన్సిపల్ కిషోర్, రామారావు, షణ్ముఖ సాయి అధ్యాపక సిబ్బంది పలువురు అతిథులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పి.లక్ష్మివాడ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి సస్పెన్షన్

- గతంలో హెచ్ఎం గా పనిచేసిన సమయంలో నిధులు పక్క దారి



**కాట్రేనికోన, ఫిబ్రవరి 7,మనం ప్రతినిధిః** కాట్రేనికోన మండలం పి.లక్ష్మివాడలోని జిల్లా పరిషత్ హైస్కూలులో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న యస్.రాజేశ్వరీదేవిని విద్యాశాఖ అధికారులు విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ చర్యకు సంబంధించి అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం, ఆమె గతంలో అమలాపురం బాలుర హైస్కూలులో విధులు నిర్వహిస్తున్న సమయంలో పాఠశాలకు సంబంధించిన నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎదురయ్యాయి. ఈ ఆరోపణలపై విద్యాశాఖ అధికారులు ప్రాథమికంగా విచారణ చేపట్టగా, పలు ఆర్థిక లావాదేవీల్లో జరిగిన అవకతవకలను గుర్తించినట్లు సమాచారం. తదనంతరం పూర్తి స్థాయి శాఖాపరమైన విచారణ నిర్వహించగా, నిధుల వినియోగంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు నిర్ధారణకు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శాఖా నియమావళి ప్రకారం క్రమశిక్షణాత్మక చర్యగా రాజేశ్వరీదేవిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులు తెలిపారు. పాఠశాల నిధులు విద్యార్థుల అభివృద్ధి, పాఠశాల అవసరాల కోసం మాత్రమే వినియోగించాల్సి ఉండగా, వాటి వినియోగంపై వచ్చిన ఫిర్యాదులను అత్యంత ప్రాముఖ్యతతో తీసుకొని విచారణ జరిపినట్లు చెప్పారు. విచారణలో బయటపడిన అంశాల ఆధారంగా ఆమెపై నమోదైన ఆరోపణలు నిజమని తేలడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. సస్పెన్షన్ అనంతరం ఆమెపై మరిన్ని శాఖాపరమైన చర్యలు కొనసాగనున్నాయని, అవసరమైతే తదుపరి చట్టపరమైన చర్యలు కూడా తీసుకునే అవకాశముందని అధికారులు సూచించారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖలో చర్చనీయాంశంగా మారింది.

# బాండెడ్ లేబర్ వ్యవస్థ రద్దు చట్టం-1976పై అవగాహన




**కాట్రేనికోన, ఫిబ్రవరి, మనం ప్రతినిధిః** బాండెడ్ లేబర్ వ్యవస్థ రద్దు చట్టం-1976 అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, కాట్రేనికోన మండలంలోని పంచాయతీ ఆవరణలో ఆక్వా రంగ యజమానులు, వ్యాపారస్తులు మరియు వివిధ రంగాలకు చెందిన యజమానుల కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పంచాయతీ సర్పంచ్ జి. సుధాకర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీమతి టి. నాగలక్ష్మి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాండెడ్ లేబర్ వ్యవస్థ రద్దు చట్టం-1976 ప్రకారం ఏ యజమానీ కూడా తన వద్ద పనిచేసే కార్మికులను నిర్బంధించడానికి అవకాశం లేదని, ప్రతి కార్మికుడికి స్వేచ్ఛగా పనిచేసుకునే హక్కు ఉన్నదని తెలిపారు. ఎవరు అయినా ఈ చట్టాన్ని ఉల్లంఘించి కార్మికులను బానిసత్వంలో ఉంచితే, సంబంధిత యజమానులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, కార్మికుల హక్కులను కాపాడటం యజమానుల బాధ్యత అని, చట్టాలపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా సమస్యలను నివారించవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, అలర్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మాధవి, అలాగే వివిధ శాఖలకు చెందిన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ అవగాహన కార్యక్రమం ద్వారా యజమానులు బాండెడ్ లేబర్ చట్టంపై స్పష్టమైన అవగాహన పొందారని నిర్వాహకులు తెలిపారు.

# పథకాలు పొందటానికి రైతు ఐడీ నమోదు తప్పనిసరి



**కుక్కునూరు, ఫిబ్రవరి 07 ( మనం న్యూస్)ః** స్థానిక మండలం లో గల తొండిపాక గ్రామ పంచాయతీ రైతు సేవా కేంద్రం ను సహాయ వ్యవసాయ సంచాలకులు (కే ఆర్ పురం) పీ.జీ. బుజ్జిబాబుతో, కుక్కునూరు మండల వ్యవసాయ అధికారి ఆర్. బాలాజీ సందర్శించి ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వ పథకాలు పీఎం కిసాన్, పంటల భీమా, అన్నదాత సుఖీభవ మరియు ఇతర పథకాలు కు అర్హత కలిగి ఉన్న రైతులు తప్పని సరిగా ఈ రైతు ఐడీ ను నమోదు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా సాధారణ తనిఖీలో భాగంగా తొండిపాక మరియు పెద రావిగూడెం లో గల ఎరువుల దుకాణంలో ఎరువులు, పురుగుమందులు రికార్డు లు తనిఖీ చేసి రైతులుకు తప్పని సరిగా దుకాణ దారుడు ఖచ్చితంగా బిల్లు రసీదు ఇవ్వాలని అదే విధంగా రైతులు ఖచ్చితంగా ఎరువుల బస్తా మీద ఉన్న రేట్లు, సబ్సిడీ తో పాటు, పురుగుమందుల బ్యాచ్ నెంబర్, ముగింపు తేదీ తదితర వివరాలు చూసుకొని కొనుక్కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లో గ్రామ ఉద్యాన శాఖ సహాయకురాలు రూప, రైతులు పాల్గొన్నారు.

# పోడూరు మండలంలో వైఎస్ఆర్సిపి నిర్లక్ష్యానికి గురైందా?

## 18 నెలలుగా ఎనిమిది గ్రామాలకు దూరమైన ఇన్చార్జి ఆవేదన వ్యక్తం చేస్తున్న నాయకులు



**భీమవరం ఫిబ్రవరి 7(మనం న్యూస్):** పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తల అసంతృప్తి రోజురోజుకీ తీవ్రతరమవుతోంది. ఇప్పటికే ప్రతిపక్ష హోదా నిర్వర్తనలో వైఫల్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇన్చార్జి గుడాల గోపిపై, తాజాగా పోడూరు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు ఘాటైన విమర్శలు చేస్తున్నారు.

### 18 నెలలుగా గ్రామాల వైపు చూడని ఇన్చార్జి

పోడూరు మండలంలోని కొమ్ముచిక్కాల, వేడంగి, జిన్నూరు, మట్టపర్రు, పెనుమాదం, వద్దిపర్రు, రావిపాడు గ్రామాలను గడిచిన 18 నెలలుగా గుడాల గోపి పూర్తిగా పట్టించుకోలేదని వైఎస్ఆర్సిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రజా సమస్యలు పేరుకుపోతున్నా, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా, ఇన్చార్జి ఒక్కసారి కూడా పర్యటించలేదని వారు ఆరోపిస్తున్నారు.

### గ్రామాలకు రాకపోతే నాయకత్వం ఎలా?

గ్రామాల్లో ప్రజల కష్టాలు వినకుండా, కార్యకర్తల మాట పట్టించుకోకుండా రాజకీయాలు ఎలా చేస్తారు? అంటూ మండల స్థాయి నాయకులు ప్రశ్నిస్తున్నారు.అధికార పార్టీ నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, వాటిని ఎండగట్టే ప్రయత్నం ఒక్కటీ జరగలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### కార్యకర్తల్లో నైరాశ్యం

గ్రామాల్లో వైఎస్ఆర్సిపి కార్యక్రమాలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని, కార్యకర్తల్లో తీవ్ర నిరుత్సాహం నెలకొందని సమాచారం.పార్టీ కోసం కష్టపడుతున్న మాకు కనీస గుర్తింపూ లేదు. సమస్యలు చెప్పుకునే వేదికే లేదు అంటూ పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఇది నిర్లక్ష్యానికి పరాకాష్ట

18 నెలలుగా ఎనిమిది గ్రామాలను పట్టించుకోకపోవడం ఇన్చార్జి నిర్లక్ష్యానికి పరాకాష్టగా నాయకులు అభివర్ణిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో పార్టీని గ్రామ స్థాయిలో నిలబెట్టడం అసాధ్యమవుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

ఇన్చార్జి మార్పు డిమాండ్ మరింత బలంగా పోడూరు మండలంలో నెలకొన్న పరిస్థితులతో, పాలకొల్లు నియోజకవర్గంలో ఇన్చార్జి మార్పు డిమాండ్ మరింత బలపడుతోంది. గ్రామాల్లో తిరుగుతూ ప్రజల మధ్య ఉండగలిగే, కార్యకర్తలకు అండగా నిలిచే నాయకత్వం కావాలని వైఎస్ఆర్సిపి నాయకులు స్పష్టంగా చెబుతున్నారు.

### అధిష్టానం ఇప్పటికైనా స్పందించాలి

పార్టీ భవిష్యత్తు దృష్ట్యా అధిష్టానం వెంటనే స్పందించి, పాలకొల్లు నియోజకవర్గ పరిస్థితిని సమీక్షించాలని నాయకులు కోరుతున్నారు. లేదంటే పోడూరు మండలంతో పాటు మొత్తం నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి మరింత బలహీనపడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గతపాలకుల నిర్లక్ష్యం - అస్తవ్యస్తంగా గ్రామీణ రహదారులు

## గత పాలకులు పిచ్చి పరాకాష్టకు చేరి రైతుల భూమిపై జగన్ ఫొటో ముద్రించి పంపిణీ చేశారు

- రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం , ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** అన్నదాతకు ఆలంబన భూమికి రక్షణ రాజముద్రతో పాస్పుస్తకాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.శనివారం నందిగాం మండలంలో మంత్రి వర్యులు పర్యటించారు. తొలుత పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాన, ప్రారంభోత్సవం చేశారు.

బెజ్జపల్లి, పోతులూరు, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నందిగాం మండలం చిన్న తామరాపల్లిలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైకాపా హయాంలో 'జగనన్న శాశ్వత భూ హక్కు - భూరక్ష పథకం' పేరుతో గ్రామాల్లో రీ-సర్వే నిర్వహించి, భూ హక్కు పత్రాలను తప్పులతడకగా ముద్రించారని విమర్శించారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. సర్వే రాళ్లు, పాస్పుస్తకాలపై జగన్ ఫొటోలను ముద్రించి భూములను లాక్కునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజముద్రతో పాస్పుస్తకాలను అందించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాస్పుస్తకాలపై జగన్ ఫొటోను ముద్రించారని విమర్శించారు భూముల రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రభుత్వం కొత్త పట్టాదారు పాస్పుస్తకాల పంపిణీని చేపట్టిందని తెలిపారు. తప్పులను సరిదిద్ది ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రతో పట్టాదారు పాస్పుస్తకాలు పంపిణీ చేస్తామని, రైతులకు పూర్తి భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. నూతన పాస్పుస్తకాల పంపిణీ సమయంలో కూడా పట్టాదారుల వివరాలు తప్పుగా నమోదైతే వాటిని తక్షణమే సరిచేసేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఫోన్ తో స్కాన్ చేసి చూసినా సమగ్ర సమాచారం రైతులకు తెలిసిపోతుందని అన్నారు.

### రూ.2 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

గ్రామీణ ప్రాంతాల సర్వాంగాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రూ.2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, గ్రామాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మెరుగైన రహదారులు ఉంటే వ్యవసాయం, వ్యాపారం, రవాణా మరింత బలోపేతం అవుతాయని, తద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు.

### గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోని పల్లెలు

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గత ఐదేళ్లుగా పల్లెలు అభివృద్ధికి నోచుకోలేదని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ హయాంలో నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను, ప్రభుత్వం మారిన తరువాత కొనసాగించకుండా ఐదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. దీంతో అనేక గ్రామాల్లో మౌలిక వసతులు అర్థాంతరంగా నిలిచిపోయాయని, రహదారులు, డ్రైనేజీ వంటి కీలక పనులు పూర్తికాక గ్రామాల అభివృద్ధి తీవ్రంగా దెబ్బతిన్నదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగానే గ్రామాలు వెనుకబడ్డాయని స్పష్టం చేశారు.

# అటు చర్చలు.. ఇటు ఆంక్షలు

## ఇరాన్‌పై ట్రంప్ భిన్న వైఖరి



**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** అమెరికా, ఇరాన్ మధ్య ఒమన్లో చర్చలు మొదలైన సంగతి తెలిసిందే. అదే సమయంలో ఇరాన్ చమురుపై అగ్రరాజ్యం ఆంక్షలు విధించడం గమనార్హం. ఆ దేశంతో ముడిచమురు వ్యాపారం సాగిస్తున్న 15 సంస్థలు, 14 రహస్య నౌకలపై ఈ ఆంక్షలు విధించినట్లు అమెరికా విదేశాంగశాఖ వెల్లడించింది.

''ఈ చమురు వ్యాపారం నుంచి వస్తున్న ఆదాయాన్ని విదేశాల్లో ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడానికి, తమ పౌరులను అణచివేయడానికి ఇరాన్ ఉపయోగిస్తోంది. అందుకే వారి ఆదాయ మార్గాలను అడ్డుకునేందుకు ఆంక్షలు విధిస్తున్నాం'' అని విదేశాంగ శాఖ ప్రకటించింది. ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, పెట్రోకెమికల్ ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపార నెట్‌వర్క్‌పై అమెరికా తన చర్యలు కొనసాగిస్తుందని పేర్కొంది. ఇదిలాఉంటే.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నవేళ ఒమన్ వేదికగా అమెరికా ప్రతినిధులతో మొదలైన చర్చలను 'చాలా మంచి ఆరంభం'గా ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ అభివర్ణించారు. అణు కార్యక్రమంపై భవిష్యత్ సంప్రదింపులకు బాటలు పరచడం పైనే ప్రాథమికంగా తాము దృష్టిసారించినట్లు చెప్పారు.

తమతో అణుఒప్పందం కుదుర్చుకునేలా ఇరాన్‌పై అమెరికా ఒత్తిడి కొనసాగుతోంది. ఒకవేళ డీల్ కుదరకపోతే.. పరిణామాలు ఎలా ఉంటాయో ఆ దేశానికి తెలుసని అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఒప్పందం కుదుర్చుకోవడానికి టెహ్రాన్ ఆసక్తిగా ఉందన్నారు. ఆ దేశం వైపు తమ నౌకాదళం కదులుతుందని, అది అక్కడికి చేరుకున్న తర్వాత ఎలా పనిచేస్తుందో చూద్దామంటూ పరస్పర భిన్నమైన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోవడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయకూడదనే షరతును పునరుద్ఘాటించారు.



# గోకులపాడు గ్రామ పరిసరాల్లో పేకాట శిబిరంపై దాడి

- ఐదుగురు వ్యక్తుల అరెస్ట్

**ఎస్.రాయవరం, ఫిబ్రవరి 07:** ఋఅనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్., నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ పీ.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో, ఈరోజు ఎస్.రాయవరం ఎస్.ఐ విభీషణ రావు మరియు వారి సిబ్బందికి అందిన నమ్మదగిన సమాచారం మేరకు గోకులపాడు గ్రామ శివారులో ఆకస్మిక దాడులు నిర్వహించారు.

ఈ దాడుల్లో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి: నగదు 3,700/-, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టవిరుద్ధమైన పనుల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు.

# గజదొంగ అచ్చి మహేష్ రెడ్డి అరెస్ట్..

విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి




**విశాఖపట్నం ఫిబ్రవరి 07(మనం న్యూస్):** విశాఖపట్నం నగరంలో జరిగిన వరుస గృహ దొంగతనాల కేసులో గజదొంగ అచ్చి మహేష్ రెడ్డి అలియాస్ సన్నీని గాజువాక క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి శనివారం వివరాలు వెల్లడించారు. కాకినాడకు చెందిన అచ్చి మహేష్ రెడ్డి (27), సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పని చేస్తూ విలాసవంతమైన జీవితం కోసం దొంగతనాలకు అలవాటు పడ్డాడు .విశాఖపట్నం సిటీ పరిధిలోని గాజువాక, అరిలోవ, మల్కాపురం ప్రాంతాల్లో మొత్తం 26 గృహ దొంగతనాలకు పాల్పడ్డాడు.పోలీసులు ఇతని నుండి 699 గ్రాముల బంగారం, 3 కేజీల 805 గ్రాముల వెండి, ఒక బీఎండబ్ల్యూ కారు (ఏపీ10 ఏవి 0400) స్వాధీనం చేసుకున్నారు.సుమారు 15,63,980/-. విలువ గల సొత్తును స్వాధీనపరచుకున్నారు. చోరీ జరిగిన విషయం పై అందిన ఫిర్యాదు మేరకు గాజువాక పోలీసులు సిసి కెమెరాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి 2026 ఫిబ్రవరి 07 న ఉదయం గాజువాకలో పట్టుకున్నారు.నిందితుడు గతంలోనూ అనేక నేరాల్లో పాల్గొన్నాడు. ఇతనిపై కాకినాడ, రాజమండ్రి వంటి ప్రాంతాల్లో సుమారు 32 కేసులు ఉన్నాయి.

రాజమండ్రి సెంట్రల్ జైలులో 14 నెలలు శిక్ష కూడా అనుభవించాడు. జైలు నుండి విడుదలైన తర్వాత మళ్ళీ దొంగతనాలు కొనసాగించాడు.

### విశాఖ ప్రజలకు విజ్ఞప్తి

నగర పోలీసు కమిషనర్ ప్రజలకు ఈ క్రింది జాగ్రత్తలు సూచించారు:

ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలి, వీలైతే స్మార్ట్ లాక్స్ వాడాలి.బంగారం, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలి.

ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఊరికి వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలి లేదా ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్ ఉపయోగించాలి.ఇళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం దొంగతనాల నివారణకు తోడ్పడుతుందన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**కుక్కునూరు, ఫిబ్రవరి 07(మనం న్యూస్):** స్థానిక మండలంలొ ఏలూరు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో కుక్కునురు లొ ఆశ్రమం హాస్పిటల్ ఏలూరు వారి సహకారంతో శనివారం నాడు మండలొలో చిరవెల్లి గ్రామంలో హైస్కూల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుకునూర్ జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెటి యుగంధర్, కుకునూర్ సబ్ ఇన్స్పెక్టర్ రాజా రెడ్డి,వేలేరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ కుక్కునూరు పోలీస్ బృందం పాల్గొన్నారు, ఈ యొక్క వైద్య శిబిరంను ఉద్దేశించి యుగంధర్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా మంచి పని అని, పేదలకు మెరుగైన వైద్యం అందించడం గొప్ప విషయం అని అన్నారు.

ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు,కూటమి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు

# పార్వతీపురం-మన్యం జిల్లా కలెక్టరు, ఎస్పీ, జేసీ లను కలిసిన బొబ్బిలి ఎమ్మెల్యే



**మన్యం జిల్లా, ఫిబ్రవరి 7: మనం న్యూస్ :** బొబ్బిలి శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు పార్వతీపురం-మన్యం జిల్లా కలెక్టర్ , డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ని ఎస్పీ ఎస్. వి మాధవ రెడ్డి ని, జాయింట్ కలెక్టర్ ఇ. యశ్వంత్ కుమార్ రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి తీసిన వైల్ లైఫ్ ఫొటోలతో తయారు చేసిన క్యాలెండరును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్వతీపురం టిడిపి సీనియర్ నాయకులు శ్రీ మజ్జి కృష్ణమోహన్

# ఎంపీ తొలి ప్రసంగాన్ని అభినందిస్తూ మోడీ లేఖ



**ఢిల్లీ, ఫిబ్రవరి 7:** రాజ్యసభలో కేరళకు చెందిన బీజేపీ ఎంపీ సి. సదానందన్ మాస్టర్ తొలి ప్రసంగాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. ఆయన మాటల్లో ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత కనిపిస్తోందని కొనియాడారు. ఈ మేరకు ఎంపీని అభినందిస్తూ మోడీ స్వయంగా లేఖ రాశారు. ''రాజ్యసభలో మొదటిసారి చేసిన మీ ప్రసంగాన్ని విన్నాను. మీరు లేవనెత్తిన అంశాలు బాగున్నాయి. ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్య విలువల పట్ల మీకు ఉన్న నిబద్ధత కనిపిస్తోంది. మీ మాటలు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. దేశ సేవకు మీ కృషిని ఇలానే కొనసాగించాలి''అని మోడీ పేర్కొన్నారు. కాగా, ఇటీవల రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సదానందన్ మాట్లాడుతూ.. ఏదైనా విషయంలో కేంద్రాన్ని గుడ్డిగా వ్యతిరేకించొద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే 31 ఏళ్ల క్రితం.. ఓ రాజకీయ పార్టీకి చెందిన కార్యకర్తలు తనపై దాడి చేశారని, పథకం ప్రకారమే రెండు కాళ్లను నరికివేశారని గుర్తుచేశారు. తన రెండు కృత్రిమ కాళ్లను తీసి టేబుల్‌పై పెట్టి.. ఆయన విపక్షాలను నిలదీయడం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.


# నడి సంద్రంలో చమురు స్మగ్లింగ్..

- పట్టుకున్న కోస్ట్‌గార్డ్

**ముంబయి, ఫిబ్రవరి 7:** నడి సముద్రంలో చమురు స్మగ్లింగ్ చేస్తున్న ఓ ముఠాను భారత కోస్ట్‌గార్డ్ సిబ్బంది సమర్థవంతంగా అడ్డుకున్నారు. ముంబయికి 100 నాటికల్ మైళ్ల దూరంలో నిర్వహించిన ఆపరేషన్‌లో మూడు నౌకలను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భారత ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో అనుమానస్పద కదలికలను కోస్ట్‌గార్డ్ అధికారులు గుర్తించారు. దీంతో సమీపంలోని ఓడల రాకపోకలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో మూడు నౌకలను అడ్డుకుని తనిఖీ నిర్వహించారు. సిబ్బందిని విచారించారు. ఈ క్రమంలో చమురు స్మగ్లింగ్ బండారం బయటపడింది. ప్రస్తుతం ఘర్షణలు జరుగుతున్న వివిధ దేశాల నుంచి తక్కువ ధరకు చమురును సేకరించి పెద్దమొత్తంలో దానిని అక్రమంగా రవాణా చేసేందుకు ఈ ముఠా కొత్త విధానాన్ని రూపొందించిందని కోస్ట్‌గార్డ్ అధికారులు పేర్కొన్నారు. ఈ చమురును అంతర్జాతీయ జలాల్లో నుంచి మోటార్ ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్నట్లు తెలిపారు. ఇలా చేస్తూ భారత్‌తోసహా తీర ప్రాంత రాష్ట్రాలకు చెల్లించాల్సిన కస్టమ్స్ సుంకాలను ఎగ్గొడుతున్నట్లు అధికారులు గుర్తించారు. వివిధ దేశాల్లో పనిచేసే హ్యాండ్లర్ల నెట్‌వర్క్ ద్వారా ఈ ముఠా నడుస్తుందని గుర్తించినట్లు తెలిపారు. ఎవరికీ పట్టుబడకుండా ఉండేందుకు తరచూ ఓడల గుర్తింపులను మారుస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఇక, నౌకలను అదుపులోకి తీసుకొని.. తదుపరి దర్యాప్తు కోసం ముంబయికి తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ముఠా సభ్యులను స్థానిక పోలీసులకు అప్పగించనున్నట్లు వెల్లడించారు. పట్టుబడిన నౌకల యజమానులు విదేశాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు.



# ఇది గ్రేట్ న్యూస్.. ట్రంప్నకు థాంక్స్: మోదీ



**ఢిల్లీ, ఫిబ్రవరి 7:** భారత్- అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. ఇరుదేశాలు చేసిన సంయుక్త ప్రకటనపై భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. ఇది ఇరుదేశాలకు గుడ్ న్యూస్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ''భారత్, అమెరికాలకు ఇది మంచి శుభవార్త. ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేశాం. మన దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం, వ్యక్తిగత నిబద్ధతతో కృషి చేసిన ట్రంప్‌నకు కృతజ్ఞతలు. ఇది మన భాగస్వామ్యం, పెరుగుతున్న నమ్మకం, చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది భారత్‌లోని రైతులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలు సృష్టిస్తుంది. ఇది 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దీనిద్వారా మహిళలు, యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి'' అని మోడీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. తాజా ఒప్పందం నేపథ్యంలో భారత ఉత్పత్తులపై ఉన్న 50శాతం సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని తెలిపింది.

# ఉపాధి హామీ కింద కూలీలకు పనులు కల్పించాలి

- పశువుల షెడ్ల నిర్మాణంలో పురోగతి తీసుకొని రావాలి
- ఇండివిడ్యువల్ సోక్ పిట్స్, కాంపోస్ట్ పిట్స్ పనులను ఈ నెల 28వ తేదీ లోపు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, ఫిబ్రవరి 07మనం న్యూస్:** ఉపాధి హామీ కింద పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఎంపిడిఓ లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల పురోగతి అంశం పై జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కింద కూలీలకు పనులు కల్పించాలన్నారు.. కుటుంబానికి సగటున 100 రోజుల ఉపాధి కల్పనలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. కూలీలకు అందించే సగటు వేతనం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గోకులం పథకం కింద చేపడుతున్న పశువుల షెడ్ల నిర్మాణ పనులలో తుగ్గలి, హాలగుంద, పెద్దకడబూరు, ఓర్వకల్, సి.బెళగల్, నందవరం మండలాలు చాలా వెనుకబడి ఉన్నాయని, నిర్మాణ పనుల్లో జాప్యం చేయకుండా పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు. ఇండివిడ్యువల్ సోక్ పిట్స్, కాంపోస్ట్ పిట్స్ పనులను ఈ నెల 28వ తేదీ లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. పూర్తి చేసిన పనుల పురోగతి వివరాలను యాప్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. మ్యాజిక్ డ్రైన్ లాంటి నిర్మాణాలు చేయడం వల్ల మురుగునీరు నిల్వ ఉండకుండా దోమల బెడద తగ్గి, డెంగ్యూ వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. డెంగ్యూ కేసులు ఎక్కువగా ఉన్న మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఇలాంటివి చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి అనంతపురాన్ని హార్టికల్చర్ హబ్గా మార్చినట్లుగానే, నీటి పారుదల ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతాన్ని కూడా హార్టికల్చర్ హబ్గా మార్చాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఈ ఏడాదికి ఉద్యాన శాఖకు 20,000 హెక్టార్ల లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. రాబోయే మూడు ఏళ్లలో 65,000 హెక్టార్లలో తోటల పెంపకం చేపట్టాలని లక్ష్యంగా పెట్టారన్నారు.. అందుకోసం ప్రతి మండలంలో కనీసం 2,000 హెక్టార్లను లక్ష్యంగా పెట్టుకోవాలని ఎంపిడిఓ లకు సూచించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ చేసే సమయంలో డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం ఖచ్చితంగా ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొక్కల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. నర్సరీలతో నేరుగా మాట్లాడి మొక్కలను రిజర్వ్ చేసుకోవాలన్నారు. వచ్చే 15 రోజుల్లో ఏ రకమైన మొక్కలు కావాలి, ఎంత పరిమాణంలో కావాలి అనే డేటాను సిద్ధం చేయలన్నారు. డ్వామా పిడి , ఎంపీడీవోలు అందరూ సమన్వయంతో పని చేసి, ఈ ప్రక్రియ ఎక్కడా ఆగకుండా సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాణిజ్య పరంగా మంచి లాభాలు ఇచ్చే జాస్మిన్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలన్నారు. మామిడి, అరటి, స్వీట్ ఆరెంజ్ వంటి రొటీన్ పంటలతో పాటు సీతాఫలం, నేరేడు, రేగు వంటి పంటలను కూడా సాగు చేయాలన్నారు. కోసిగి, మద్దికెర లాంటి ప్రాంతాల్లో సీతాఫలం, నేరేడు, రేగు సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫామ్ పాండ్స్ నిర్మాణంలో పురోగతి తీసుకొని రావాలన్నారు.. మద్దికెర ఈస్ట్ పనుల పురోగతి తక్కువ ఉండటం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. నిర్మాణాల పనులన్నింటినీ మార్చి 31 లోపు పూర్తి చేయాలన్నారు.

ప్రతి 10 రోజులకు ఒకసారి పురోగతిపై నివేదిక ఇవ్వాలన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే లో ఆదోని మండలం కేవలం 34% మాత్రమే పూర్తి చేయడం ఏంటని కలెక్టర్ ఎంపిడిఓ ను ప్రశ్నించారు. పని తీరు మెరుగుపరిచి పురోగతి తీసుకొని రావాలన్నారు.. వాట్సాప్ క్యాంపెయిన్, హౌస్హోల్ ఈ కెవైసి, పి 4 కార్యక్రమంలో కూడా పురోగతి తీసుకొని రావాలన్నారు. సమావేశంలో డ్వామా పిడి మాధవి లత, ఏపిఓ లు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.



## లోయలో పడిన బొలెరో వాహనం

**మహానంది, ఫిబ్రవరి7,మనంన్యూస్:** మహానంది మండలం నల్లమల అటవీప్రాంతంలో ని సర్వనారసింహ స్వామి ఆలయ సమీపంలో వారిగడ్డితో వెళ్తున్న బొలెరో వాహనం లోయలో పడినట్లు స్థానికులు తెలిపారు.

బండిఆత్మకూరు మండలం,లింగాపురం గ్రామానికి చెందిన సద్దాం అనే వ్యక్తి వరి గడ్డి తీసుకుని గిద్దలూరు వైపు వెళ్తుండగా ప్రమాద వశాత్తు లోయలో పడినట్లు తెలిసింది.

## బ్రహ్మోత్సవాలకు రావాలంటూ ముఖ్యమంత్రి కి ఆహ్వానం



**మహానంది, జనవరి7,మనంన్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది క్షేత్రంలో ఈనెల 13వ తేదీ నుండి జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డి, వేద పండితులు రవిశంకర్ అవధాని లు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. శనివారం అమరావతి లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆలయ అధికారులు ముఖ్యమంత్రిని కలిశారు . అనంతరం ముఖ్యమంత్రిని ఆలయ సంప్రదాయ ప్రకారం శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారి ప్రసాదం, మెమెంటో ను అందజేశారు. అనంతరం ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కార్యాలయం కు వెళ్లి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానం పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు హనుమంతు శర్మ. అర్చకులు. జనార్ధన్ శర్మ.శంకరయ్య శర్మ,సూపర్డెంట్ నీలకంటేశ్వర రాజు, రఘు శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖకు మంచి పేరు తీసుకురండి

- ప్రజలతో మంచి సేవలు అందించండి
- డబ్బు లు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి

**కర్నూలు, ఫిబ్రవరి 7మనం న్యూస్ :** ప్రజలకు మంచి సేవలు అందించి రిజిస్ట్రేషన్ శాఖ కు మంచి పేరు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ నుండి జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులతో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి ప్రజల్లో మంచి అభిప్రాయం లేదని ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ ద్వారా తెలుస్తోందన్నారు. రిజిస్ట్రేషన్ డిజిటల్ విధానంలో ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ సౌకర్యం ద్వారా చేసుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..డాక్యుమెంట్ రైటర్స్ దగ్గర కానీ మధ్యవర్తుల దగ్గరకు కానీ వెళ్ళకుండా వారికి రిజిస్ట్రేషన్ సౌకర్యం స్లాట్ బుకింగ్ ద్వారా పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు ఇతరుల చేతిలో మోసపోకుండా , అధిక మొత్తంలో డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చార్జెస్ ను నోటీసు బోర్డులో ఉంచి వారికి పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కోసిగి , ఆస్పరి , నందవరం , మంత్రాలయం తదితర మండలాలలో సేవలు సరిగా లేవని, అనధికారికంగా డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదులు ఉన్నాయని, ఇప్పటినుండి ఇలాంటి ఫిర్యాదులు వస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో వీఆర్వోలు , విలేజ్ సెక్రటరీలను సస్పెండ్ చేయడం జరిగిందని, కావున ప్రజలతో మర్యాదగా వ్యవహరించి వారి దగ్గర నుండి డబ్బులు తీసుకోకుండా రిజిస్ట్రేషన్ సేవలు అందించి జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖలో జరిగే గిఫ్ట్ డీడ్, పార్టిషన్, ట్రాన్స్ఫర్, మార్టుగేజ్ తదితర



రిజిస్ట్రేషన్ ప్రక్రియల గురించి చిన్న వీడియోలను తయారుచేసి సోషల్ మీడియాలో ప్రచారం చేసేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పాంప్లెట్లు తయారు చేసి అన్ని ప్రదేశాల లో పిజిఆర్ఎస్ లు జరుగుతున్న సమయాల్లో ప్రజలకు అందించాలన్నారు. ప్రతి పది రోజులకు ఒకసారి రిజిస్ట్రేషన్ సేవల గురించి స్థానిక దినపత్రికలలో వచ్చేలాగా ప్రెస్ నోట్ లు ఇవ్వాలని , రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు రిజిస్ట్రేషన్ పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పది రోజులకు ఒక సారి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ లు చేసి సేవలు బాగా అందించే చర్యలు తీసుకోవాలని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ను ఆదేశించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఏవైనా సాంకేతిక సమస్యల ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, వాటిని విజయవాడ కమీషనరేట్ కు తెలిపి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ భార్గవ్, జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ టోల్ గేట్ వసూళ్లను నిలిపివేయాలి

- ఎన్. హెచ్.340బి నిర్మాణ ఎనులు పూర్తికాకముందే టోల్గేట్ వసూలు చేయడం సరైనది కాదు
- నిర్మాణ దశలో ప్రమాదాల బారినపడి రోడ్డున పడ్డ బాధితుల కుటుంబాలను పట్టించుకునేది ఎవరు
- ప్రజల ప్రాణాల కన్నా టోల్గేట్ వసూళ్లే ముఖ్యమా
- ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి స్పందించే తక్షణమే నిలుపుదల చేయాలి
- భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డిమాండ్

**బేతంచేర్ల, ఫిబ్రవరి 7 మనం న్యూస్:** డోన్ బేతంచెర్ల మీదుగా ఎన్.హెచ్ 340బి జాతీయ రహదారి నిర్మాణ పనులు కొనసాగుతుండగానే బేతంచర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామం వద్ద ఎన్.హెచ్ 340బి జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన టోల్గేట్ వద్ద ప్రయాణికుల వాహనదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడడం తక్షణమే నిలిపివేయాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్ డి.దస్తగిరి పట్టణ కార్యదర్శి పి.నాగరాజు లు ముఖ్య కార్యకర్తల సమావేశంలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన జాతీయ రహదారి నిర్మాణ పనులు ఓవైపు కొనసాగుతుండగానే మరోవైపు టోల్గేట్ వసూళ్ల పేరుతో అక్రమ ధనాజనే ధ్యేయంగా ప్రయాణికుల వాహనదారుల నుంచి ముక్కు పిండి టోల్గేట్ వసూలు చేస్తున్నారని ఇదే జాతీయ రహదారిపై అనేక ప్రమాదాలకు గురై వందలాదిమంది బాధితులు వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారిని కానీ వారి కుటుంబాన్ని కానీ కనీసం పట్టించుకోకుండా ఇప్పుడు వసూళ్లకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు జాతీయ రహదారిలో వాహనదారుల ప్రయాణికులకు కనీస వసతులు లేకుండా రహదారి భద్రత గాలికి వదిలేసి కేవలం వసూళ్ల మీదనే దృష్టి కేంద్రీకరించడం వసూళ్లకు అనుమతులు ఇచ్చిన అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని ప్రశ్నించారు రహదారిపై విద్యుత్తు లైటింగ్ సౌకర్యం లేని కారణం చేత అనేక ప్రమాదాలు నేటికీ సంభవిస్తున్నాయని నిర్మాణ దశలో ఉన్న బ్రిడ్జిలను నాణ్యత లేకుండా నిర్మిస్తూ జాతీయ రహదారి నిర్మాణంపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మొత్తం జాతీయ రహదారినంత నాసిరకంగా నిర్మిస్తున్నారని ప్రజల ప్రాణాల కన్నా అక్రమ సంపాదనే లక్ష్యంగా నిర్మాణ పనులు సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు మరోవైపు నిరంతరం పొట్ట చేతో పట్టుకొని బతుకు తెరువు కోసం కూలీ పనులకై ప్రయాణించే వాహనదారుల ప్రయాణికులపై టోల్గేట్ వసూలు చేయడం



తక్షణమే నిలిపివేయాలని స్థానిక శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఎన్.హెచ్ 340బి నిర్మాణ పనులు పూర్తయ్యేంత వరకు అక్రమ టోల్గేట్ వసూళ్ళను నిలిపివేయాలని కోరారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఐ ముఖ్య నాయకులు పాల్గొన్నారు


## ఐసిఆర్పి సుమిత్ర గారి కుటుంబాన్ని ఆదుకోవాలి

- ఎక్స్ గ్రేసియో 5లక్షలు చెల్లించాలి
- ఏపీ ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్



**నందికొట్కూరు, ఫిబ్రవరి 7 (మనం న్యూస్):** నంద్యాల జిల్లా , సంజామల మండలం, రెడ్డిపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటి నాచురల్ ఫామ్ లో ఐ సి ఆర్ పి గా అనేక సంవత్సరాలనుండి విధులు నిర్వహిస్తున్న సుమిత్ర, అకస్మాత్తుగా మరణించడం చాలా బాధాకరమని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సుమిత్ర, కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్రము లో ఏ పీ సీ ఎఎన్ఎఫ్ లో పని చేస్తున్న అన్ని రకాల క్యాడర్ సిబ్బందికి ఎక్స్గ్రేసీయ్ , హెల్త్ కార్డ్, పి ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఏపీ ప్రకృతి వ్యవసాయం ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ బాబు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామద్దయ్య, రామాంజి లు ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రం లో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నాచురల్ ఫామ్ ను గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చేయాలని సంకల్పం చేస్తుందని అయితే అందులో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదని ప్రమాదం జరిగితే హెల్త్ కార్డ్,ఎక్స్గ్రేషియ లేని దుర్భర మైన పరిస్థితి ఉందన్నారు. అనేకమంది ఎన్నో ప్రమాదాల్లో మరణించిన వారికి ఏమాత్రం ప్రభుత్వం సాయం చేయడం లేదన్నారు. ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న వీరికి మాత్రం ఎలాంటి హెల్త్ కార్డు లేదన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించకపోవడం చాలా దారుణం అన్నారు. తక్షణమే ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు.ఈ విషయంపై రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.సుమిత్ర కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నామన్నారు.

## శ్రీ మస్తానయ్య స్వామి దర్గాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**తుగ్గలి, ఫిబ్రవరి 07(మనం న్యూస్):** మండలం పరిధిలోనే ముక్కెళ్ల గ్రామంలో శనివారం జరిగిన శ్రీ మస్తానయ్య స్వామి ఉరుసు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మా మస్తానయ్య స్వామి దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ను స్వాగతం పలికి శాలువా పూలవూలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజవర్గంలోనే ప్రజలందరూ సుఖశాంతులతో ప్రశాంతంగా ఉండాలని స్వామికి పూజలు చేసినట్లు ఆమె తెలిపారు. ఈమె వెంట జిల్లా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్, పత్తికొండ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణ్ రెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు బండపల్లి చంద్రన్న, గిడ్డయ్య ,బండపల్లి వెంకటేష్, గోవర్ధన్ రెడ్డి, రంగుడు, లక్ష్మణస్వామి, చిరంజీవి,మునెప్ప, డిష్ సూరి, చంద్రశేఖర్ యాదవ్, గుడుంబాటి రామానాయుడు, రాజు, రాజశేఖర్, తదితరుల పాల్గొన్నారు .తోపాటు గ్రామ ప్రజలు దర్గాను దర్శించుకుని తమ మొక్కలు తీర్చుకున్నారు.

# కర్నూలు జిల్లాలో దళిత,గిరిజనులకు రక్షణ లేదు

- జై భీమ్ వ్యవస్థాపకులు అవతారం
- ప్రశిస్తే చంపేస్తారా.. అవతారం

**కౌతాళం, ఫిబ్రవరి 07 మనం న్యూస్** శనివారం రోజున కర్నూలు జిల్లా బొందిమడుగుల గ్రామానికి వెళ్లి టిఎం రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి,న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు అవతారం భరోసా కల్పించారు. అనంతరం అవతారం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న దళిత,గిరిజన సంఘాల నాయకులను దారుణంగా చంపుతున్నారని ఆవేదన చెందారు. ఎమ్మార్పిఎస్ఎస్ నాయుకులు టీఎం రమేష్ ను అతి కిరాతకంగా ట్రాక్టర్ తో గుద్దించి రాడ్లుతో విశక్షణరహితంగా దాడి చేసి చంపారని



వాపోయారు.గతంలో ఇదే తరహాలో దళిత గుండమ్మను ఏకంగా వ్యవసాయ ట్రాక్టర్ మనిషి మీదకే ఎక్కిస్తే అక్కడికక్కడే గుండమ్మ చనిపోయిందన్నారు.చిప్పగిరి లక్ష్మి నారాయణను లారీతో గుద్ది మారణాయుదాలతో నరికి చంపారు. కౌతాళం మండలం కామవరం గ్రామంలో జంట హత్యలు, నందవరం మండలం గురజాల గ్రామంలో పరువు హత్య మరియు గ్రామ పనులనుండి బహిష్కరణ, ఆదోనిలో ఆటో డ్రైవర్ శంకర్ దారుణ హత్య వరసగా ఒకే ప్రాంతంలో జరగడం మరింత బాధాకరమన్నారు. కులవివక్షత,అంటరానితనం,అత్యాచారాలు,దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా చట్టపరంగా ఉద్యమిస్తే అది శాపంగా మారి చివరికి ప్రాణాలు తీస్తున్నారు.దళిత,గిరిజన నాయకుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందన్నారు. దారుణాలు పాల్పడే వారిపై తక్షణమే ప్రభుత్వం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎరిగేరి వసంత్,చిన్న వీరేష్,సురేష్,మోసే, దానమయ్య పాల్గొన్నారు.

## తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ పర్యటన

**కర్నూలు, ఫిబ్రవరి 7మనం న్యూస్:** కర్నూలు జిల్లా తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న దుర్ఘటన నేపథ్యంలో రాష్ట్ర షెడ్యూల్ కాస్ట్స్ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ శనివారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాధితుడు టి.యం. రమేష్ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ధైర్యపరిచారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున రావలసిన అన్ని రకాల పరిహారాలు, సంక్షేమ పథకాల లబ్ధి తక్షణమే అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రమేష్ మృతి చాలా బాధాకరం బాధితులకు పూర్తి న్యాయం చేయడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలగే ఎస్సీ అట్రాసిటి కేసులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అదేవిధంగా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామ స్థాయిలో సామాజిక అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పోలీస్ అధికారులు



సమన్వయంతో పనిచేసి బాధిత కుటుంబానికి భద్రత, మానసిక ధైర్యం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ గౌతమ్ రాజు, రామాంజినమ్మ, బాబు, ఆర్డీవో భరత్ నాయక్, డీఎస్పీ వెంకట రామయ్య, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాధిక, నాయకులు సంబంధిత అధికారులు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**జూపాడు బంగ్లా, ఫిబ్రవరి 7 (మనం న్యూస్):** జూపాడు బంగ్లా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 235,713 లక్షల రూపాయలు గల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కులను పంపిణీ చేసిన నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో గోపికృష్ణ, తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, మండల నాయకుల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు తుడిచెర్ల గ్రామానికి చెందిన (1)దండల హరికృష్ణ,కు 25 వేల 24 రూపాయలు. జూపాడు బంగ్లా గ్రామానికి చెందిన (2)కాటేపోగు ఇందిరమ్మ,కు 32 వేల 28 రూపాయలు. తంగడంచ గ్రామానికి చెందిన (3)గువ్వల శ్రీనివాసులు, కు 13 వేల 301 రూపాయలు.(4) 80 బన్నూరు గ్రామానికి చెందిన అహల్య సిద్దిరెడ్డి,కి 42 వేల 919 రూపాయలు.(5) పారుమంచాల గ్రామానికి చెందిన పన్నగి ఈశ్వరమ్మ,కు 41 వేల 441 రూపాయలు.(6) మండ్లెం గ్రామానికి చెందిన ప్రభుదాస్,కు 81 వేల రూపాయలు. సీఎం ఆర్



ఎఫ్ ద్వారా మంజూరైన ఈ చెక్కులను జూపాడు బంగ్లా మండల నాయకులతో కలసి లబ్ధిదారులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ గిరీశ్వర్ రెడ్డి, 80 బన్నూరు సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మి, టిడిపి నాయకులు తుడిచర్ల వెంకట రాముడు, రవికుమార్ యాదవ్, లింగాపురం వేణుగోపాల్ రెడ్డి, పారుమంచాల దేవ సహాయం, టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నెదర్లాండ్స్ పై అతికష్టం మీద గెలిచిన పాక్

పాకిస్థాన్.. పసికూన నెదర్లాండ్స్ పై అతికష్టంమ్మీద మూడు వికెట్ల తేడాతో గెలిచింది. 19.3 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటైన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ లో నెదర్లాండ్స్ దాదాపు పాకిస్థాన్ ను ఓడించినంత పనిచేసింది. పాకిస్థాన్ ఒకానొక దశలో 100 పరుగులకు అయిదు వికెట్లు కోల్పోయింది. కానీ చివర్లో ఫహీమ్ అష్రఫ్ (29, 11 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సు) వేగంగా పరుగులు రాబట్టి పాకిస్థాన్ ను ఓటమి ముప్పు నుంచి గట్టెక్కించాడు. పాక్ ఓపెనర్ ఫర్హాన్ (47; 31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్ లు) టాప్స్కోరర్ గా నిలిచాడు. ఆయుబ్ (24) ఫర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యన్ దత్, పాల్ వాన్ మీకెరెన్ తలో రెండు, లోగాన్ వాన్ బీక్, కైల్ క్లైన్, రోలోఫ్ వాన్ డెర్ మెర్వే తలో వికెట్ తీసుకున్నారు. మ్యాచ్అంతా కట్టుదిట్టంగా బంతులేసిన నెదర్లాండ్స్ బౌలర్లు అనుభవలేమితో చివరి ఓవర్లలో ఎక్కువగా పరుగులిచ్చారు. ముఖ్యంగా 19వ ఓవర్లో లోగాన్ వాన్ బీక్ 24 పరుగులిచ్చాడు.







## స్కాట్లాండ్ పై వెస్టిండీస్ విజయం

టీ20 ప్రపంచకప్ లో భాగంగా స్కాట్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో వెస్టిండీస్ 35 పరుగుల తేడాతో విజయం సాధించింది. 183 పరుగుల లక్ష్యఛేదనలో స్కాట్లాండ్ తడబడి 147 (18.5 ఓవర్లు) పరుగులకు ఆలౌటైంది. బెర్రింగ్ టన్ (42), బ్రూస్(35) ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. వెస్టిండీస్ బౌలర్లలో షెఫర్డ్ హ్యాట్రిక్ సహా 5 వికెట్లు తీశాడు. హోల్డర్ 2 వికెట్లు పడగొట్టగా.. జోసెఫ్, మోటీ తలో వికెట్ తీశారు.

అంతకు ముందు వెస్టిండీస్ బ్యాటర్లు సమష్టిగా కృష్టి చేయడంతో ఆ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. హెట్మయెర్ (64) అర్ధశతకంతో రాణించాడు. బ్రాండన్ కింగ్ (35), రూథర్ ఫోర్డ్ (26), పావెల్ (24), హోప్ (19), షెఫర్డ్(6₹), మ్యాథ్యూ(1₹) పరుగులు చేశారు. స్కాట్లాండ్ బౌలర్లలో బ్రాడ్ 2 వికెట్లు తీయగా.. షరీఫ్, డేవిడ్సన్, లీస్క్ తలో వికెట్ పడగొట్టారు.


## యువ భారత్‌కు బీసీసీఐ భారీ నజరానా



అండర్-19 వరల్డ్ కప్ 2026 సొంతం చేసుకున్న యువ భారత్కు బీసీసీఐ రూ.7.50 కోట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. శుక్రవారం ఇంగ్లాండ్ తో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టీమ్ఇండియా 100 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్లో 175 పరుగులతో భారత విజయంలో కీలకపాత్ర పోషించాడు. 'అండర్-19 వరల్డ్ కప్ లో యువ భారత్ విజయం సాధించడంపై యావత్ దేశం, బీసీసీఐ గర్వంగా ఉంది. ఫైనల్లో వారు ఇంగ్లాండ్ జట్టును ఓడించారు. ఒక్క మ్యాచ్ లో కూడా ఓడిపోకుండా వరల్డ్ కప్ ను సొంతం చేసుకున్న విధానం అద్భుతం. బీసీసీఐ భారత జట్టుకు రూ.7.50 కోట్లు నగదు బహుమతి ప్రకటిస్తోంది' అని దేవ్జిత్ సైకియా ఓ వార్తసంస్థతో అన్నారు.

## ఆ విషయంలో కొత్త ట్రెండ్ సెట్ చేసిన అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ ఇండియాలో బిజీ హీరోగా మారాడు. ఆయన ప్రస్తుతం తమిళ దర్శకుడు అట్లీ డైరెక్షన్ లో అఅ22 అనే ప్రాజెక్టులో



నటిస్తున్నాడు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్ అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందిస్తున్నారు. ఇక ఈ సినిమా తర్వాత మరో డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో బన్నీ సినిమా చేయబోతున్నాడు. అయితే, రెమ్యునరేషన్ విషయంలో ఇండియాలోనే సరికొత్త ట్రెండ్ సెట్ చేశాడు ఈ స్టార్ హీరో. 'పుష్ప-2' చిత్రం కోసం అల్లు అర్జున్ సినిమాకు జరిగిన టోటల్ బిజినెస్ లో 27 శాతం వాటా తీసుకున్నాడు. ఇక ఆ సినిమాకు ఏకంగా రూ.1000 కోట్ల మేర బిజినెస్ జరగడంతో బన్నీ రూ.270 కోట్లు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు తన నెక్స్ట్ చిత్రాలకు కూడా ఇదే విధంగా 27-30 శాతం బిజినెస్ లో వాటాను తన రెమ్యునరేషన్ గా తీసుకుంటున్నాడట. ఇలా ఓ సినిమాకు జరిగే బిజినెస్ నుంచి వాటా తీసుకోవడం ఇండియన్ సినిమాలో బన్నీతో మొదలైందని చెప్పాలి. మొత్తానికి అల్లు అర్జున్ రికార్డులు క్రియేట్ చేయడంతో పాటు రెమ్యునరేషన్ విషయంలో కూడా వావ్ అనిపిస్తున్నాడు.



## ప్రభాస్ రేర్ ఫీట్.. తొలి ఇండియన్ యాక్టర్‌గా రికార్డు

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ అంతర్జాతీయ స్థాయిలో మరోసారి మారుమోగిపోతుంది. తాజాగా జపాన్ కు చెందిన ప్రముఖ మ్యాగజైన్ 'అనన్' కవర్ పేజీపై ప్రభాస్ చోటు సంపాదించి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. ఫిబ్రవరి 10న విడుదల కానున్న ఈ మ్యాగజైన్ 2483వ సంచిక బ్యాక్ కవర్ పై ప్రభాస్ మెరిశారు. ఈ ఘనత సాధించిన మొట్టమొదటి భారతీయ నటుడిగా ఆయన రికార్డు సృష్టించడం విశేషం.

గతంలో 'RRR' సినిమా సృష్టించిన సంచలనంతో ఎన్టీఆర్ మరియు రామ్ చరణ్ కలిసి ఈ మ్యాగజైన్ కవర్ పై కనిపించారు. అయితే, ఒక భారతీయ నటుడు సోలోగా ఈ మ్యాగజైన్ కవర్ పై నిలవడం మాత్రం ప్రభాస్ తోనే మొదలైంది. ఇర్రెసిస్టబుల్ ఫీలింగ్స్ అనే థీమ్తో రూపొందిన ఈ సంచికలో ప్రభాస్ను రాయల్ ఆడియన్స్ గ్రావ్యూర్ అని అభివర్ణించారు. డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ కోసం టోక్యో పర్యటించిన సమయంలో ప్రభాస్ ఈ ఫోటో షూట్ లో పాల్గొన్నారు. ఈ వార్త తెలియడంతో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## రజినీకాంత్-కమల్ హాసన్ షూటింగ్ స్టార్ట్..?




తమిళ సినిమాలోని లెజెండరీ యాక్టర్స్ రజినీకాంత్ మరియు కమల్ హాసన్ చాలా గ్యాప్ తర్వాత కలిసి నటిస్తుండటం ఇప్పుడు కోలీవుడ్లో హాట్ టాపిక్గా మారింది. 'జైలర్' చిత్ర డైరెక్టర్ నెల్సన్ దిలీప్కుమార్ ఈ సినిమాను డైరెక్ట్ చేయబోతున్నారు. అయితే, ఈ స్టార్ మల్టీస్టారర్ చిత్రానికి సంబంధించి ఓ క్రేజీ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ భారీ మల్టీస్టారర్ చిత్రం కోసం చెన్నైలోని ప్రసాద్ స్టూడియోలో ఓ భారీ సెట్ వేశారని.. ఒక చిన్న వీడియో షూటింగ్ శనివారం రోజు మొదలైందని కోలీవుడ్ వర్గాల సమాచారం. ప్రముఖ కెమెరామెన్ రాజీవ్ మీనన్ ఈ షూటింగ్ను హ్యాండిల్ చేస్తున్నారట. అందరినీ ఆశ్చర్యపరిచే విషయం ఏంటంటే.. ఈ వీడియోలో డైరెక్టర్ నెల్సన్ మరియు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ ఇద్దరూ హీరోలకు మేకప్ వేసే వ్యక్తులుగా కనిపించబోతున్నారట.

చాలా ఏళ్ల తర్వాత ఈ ఇద్దరు సూపర్ స్టార్స్ కలిసి కనిపిస్తుండటంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. రెడ్ జెయింట్ మూవీస్ మరియు రాజ్ కమల్ ఫిలిమ్స్ కలిసి ఈ భారీ సినిమాను నిర్మిస్తున్నాయి.





## 'ఉస్తాద్ భగత్ సింగ్' సెకండ్ సాంగ్ అప్డేట్..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' గురించి ఒక క్రేజీ అప్ డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా నుండి సెకండ్ సింగిల్ సాంగ్ ను త్వరలో రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు మేకర్స్. అయితే, ఈ పాటలో వచ్చే "ఏ తరమైనా నీ తరమే.. మా గుండెలో నీ స్థానం సుస్థిరమే" అనే లిరిక్స్ పవన్ కళ్యాణ్ ఇమేజ్ ను, ఆయనకున్న మాస్ క్రేజ్ ను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంటాయని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ పవర్ ఫుల్ లైన్స్ థియేటర్లలో ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించడం ఖాయమని, కళ్యాణ్ గారి 'ఆరా'ను ఈ పాట అద్భుతంగా ఎలివేట్ చేస్తుందని నెటిజన్లు పోస్టు పెడుతున్నారు. హరీష్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాపై ఈ లైన్స్ మరింత హైప్ను పెంచాయి. ఇక ఈ పాటతో పవన్ ఫ్యాన్స్ కు అదిరిపోయే ట్రీట్ ఖాయమని చిత్ర యూనిట్ చెబుతోంది.

ఇక ఈ సినిమాలో శ్రీలీల, రాశి ఖన్నా హీరోయిన్లుగా నటిస్తుండగా దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## నా శరీరంపై నెగెటివ్ కామెంట్స్.. అమ్మతో చెప్పుకుని..

బాలీవుడ్ నటుడు సంజయ్ కపూర్ కుమార్తె షనయా కపూర్ ఇండస్ట్రీలో అడుగుపెట్టినప్పటి నుంచి ట్రోలింగ్ బారిన పడుతూనే ఉంది. తన ఫేస్ కట్ సరిగా లేదని, దవడకు సర్జరీ చేయించుకోవాలని.. ఇలా చాలామంది నానామాటలు అన్నారు. కొన్నిసార్లు ఈ విమర్శల వల్ల బాధపడ్డప్పటికీ వీలైనన్ని సార్లు ఈ కామెంట్స్ పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోవడానికే ప్రయత్నిస్తున్నానంటోంది షనయా.

### పాజిటివ్ గా తీసుకుంటా..

జూమ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో షనయా కపూర్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో చాలారకాల కామెంట్లు వస్తుంటాయి. నా పని గురించి కావొచ్చు, లేదంటే నా డ్యాన్స్, యాక్టింగ్ ఎలా ఉందని చెప్తుంటారు. అయితే కొన్నిసార్లు కాస్త కఠినంగా చెప్పినప్పటికీ దాన్ని నేను పాజిటివ్ గానే తీసుకుంటాను. వాళ్ల అభిప్రాయాలు వింటాను. వాళ్ల విమర్శలు కొంత బాధపెట్టవచ్చేమో కానీ చాలా విషయాలు తెలియజేస్తాయి.

### వాటిని లెక్కచేయను

వాళ్లు ఏది కోరుకుంటున్నారో తెలుసుకునే కదా ముందడుగు వేయాలి. వాటిని పట్టించుకోకపోతే ఎలా? కానీ, నా లుక్స్ గురించి, ఫేస్ గురించి, శరీర సౌష్ఠవం గురించి కామెంట్స్ చేస్తే మాత్రం లెక్కచేయను. వాటిని లైట్ తీసుకుంటాను. ఈ ట్రోలింగ్ వల్ల కొన్నిసార్లు బాధనిపిస్తుంది. అప్పుడు అమ్మ(నటి మహీప్ కపూర్)తో నా బాధ చెప్పుకుంటాను. ఎందుకంటే తనే నా బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పుకొచ్చింది.

## అనుదీప్ మార్క్ ఎంటర్టైనర్‌గా 'ఫంకీ' ట్రీట్



మన టాలీవుడ్ యువ హీరో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా కయాదు లోహర్ హీరోయిన్ గా దర్శకుడు అనుదీప్ కే వి తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రమే ఫంకీ. మంచి కామెడీ ఎంటర్టైనర్ గా ప్రామిస్ చేస్తూ వచ్చిన ఈ ట్రైలర్ నుంచి ఫైనల్ గా ట్రైలర్ కట్ ఇప్పుడు బయటకి వచ్చింది. మరి ఈ ట్రైలర్ మాత్రం మంచి ఫన్నీగా అనుదీప్ మార్క్ ఎంటర్టైనర్ గా అనిపిస్తుంది.

హాస్పిటల్ లో సర్జరీ డైలాగ్ తోనే అనుదీప్ తన మార్కు స్మూత్ కామెడీ స్టార్ట్ చేసాడు. అక్కడ నుంచి నాన్ స్టాప్ ఫన్ తో ఈ ట్రైలర్ బాగా సాగింది. ఇక ఒక యువ దర్శకుడుగా విశ్వక్ సేన్ తన హీరోయిన్ గా కయాదు తమ రోల్స్ లో అనుదీప్ పాత్రల బాడీ లాంగ్వేజ్ తో కనిపిస్తున్నారు. ఇక ఇందులో భీమ్స్ స్కోర్ కూడా సినిమాలో ఫన్ టోన్ ని మ్యాచ్ చేస్తూ వినిపిస్తోంది.

మొత్తానికి అయితే ఈ రానున్న వారంలో మంచి ఫన్ ఎంటర్టైన్మెంట్ ని ఫంకీ ప్రామిస్ చేస్తుంది. సో ఈ సినిమాతో కూడా మరో ఎంటర్టైనర్ ని అందించి వరుసగా సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ వారు అనగనగా ఒక రాజు సక్సెస్ తర్వాత సక్సెస్ స్ట్రీక్ ని కొనసాగిస్తారో లేదో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No:3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.